ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -167 | పేజీలు - 8 | వెల - 03/- | మంగళవారం 23 సెప్టెంబర్ 2025

## నా ఆలోచనంతా వ్యవసాయంపైనే

### వ్యవసాయంపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు



- నేను ఐటీ గురించి మాట్లాడినా వ్యవసాయంపైనే ఆలోచన: సీఎం చంద్రబాబు
- మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా ఉత్పత్తులుండాలి
- రసాయన ఎరువుల ఎక్కువ వినియోగంతో ప్రజారోగ్యం, పంట ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
- రూ. 1000 కోట్ల భారమైనా ఆక్వాను ఆదుకునేలా చర్యలు
- వ్యవసాయ, ఉద్యాన రంగాలపై సభలో ముఖ్యమంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్

అమరావతి, సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)
"నేను ఐటీ గురించే మాట్లాడతానని అనుకుంటారు. నేను వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని. నేను చేసిన పనులన్నీ రైతులకు ఉపకరించేవే. నీరు-చెట్టు, రిజర్వాయర్లు, చెక్ డ్యాములు, కాలువలు ఇలా ప్రతీ అంశాన్నీ వ్యవసాయ రంగానికి అనుకూలమైన ఆలోచనలే చేశాను. సాగునీరు, వ్యవసాయ రంగం అభివృద్ధికే నిర్ణయాలు తీసుకున్నాను. రైతు బజార్లు, మొబైల్ రైతు బజార్లలో ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు విక్రయించేలా చేస్తాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సోమవారం అసెంబ్లీలో వ్యవసాయ శాఖపై లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే వ్యవసాయశాఖ పరంగా తీసుకుంటున్న నిర్ణయాలు, రైతులకు లబ్ది చేకూర్చిన అంశాలను చెప్పడంతో పాటు భవిష్యత్తులో రైతు సంక్షేమం కోసం ఎలాంటి నిర్ణయాలు తీసుకోబోతున్నామనే విషయాలను ముఖ్యమంత్రి తన ప్రసంగంలో వివరించారు.
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రతి నిర్ణయమూ రైతు కోసమే తీసుకుంటున్నానని, వ్యవసాయాన్ని లాభదాయకం చేసే అంశం మీదే ప్రతి నిమిషం ఆలోచిస్తున్నానని స్పష్టం చేశారు. వ్యవసాయం మీద ఆధారపడే ఆర్థిక వ్యవస్థ మనది. అందుకే ప్రతి ఎకరాకు నీళ్లివ్వాలని నిర్ణయించామని, ప్రతి పంటకు గిట్టుబాటు ధర దక్కేలా చూస్తున్నామని అన్నారు. మిగతా 2లో...



2లో.

## స్వదేశీ ఉత్పత్తులనే విక్రయించండి

- జీఎస్టీ సంస్కరణలు... లేఖను విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ
- ఈరోజు నుంచి దేశవ్యాప్తంగా జీఎస్టీ పండుగ మొదలైందని వెల్లడి
- జీఎస్టీ సంస్కరణలు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయన్న మోదీ
- ప్రజలు స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలన్న నరేంద్ర మోదీ

## పరకామణి చోరీపై సిట్ విచారణ

- చోరీ జరిగిన మరుసటి రోజే ఛార్జీషీట్
- అంతా అనుమానంగా ఉందన్నమంత్రి లోకేశ్
- ప్రైవేట్ మెడికల్ కాళాశాలలపై పిపిపి విధానం



అమరావతి, సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్) పరకామణి చోరీపై త్వరలో సిట్ విచారణకు నియమిస్తామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. పరకామణి చోరీ దొంగలను దేవుడు కూడా వదలలేదని.. అందుకనే బయటకు వచ్చిందన్నారు. సోమవారం అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. అసలు తిరుమల ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడటం ఏమిటి.. అసలు నెయ్యిలో నెయ్యే లేదని తేల్చారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 29 ఏప్రిల్ 2023న రాత్రి 11 గంటలకు తిరుపతి పరకామణిలో చోరీ జరిగిందని.. మరుసటి రోజు వెంటనే చార్జిషీట్ వేశారని.. అంటే వెంటనే చార్జిషీట్ సిద్ధం చేసుకున్నారని తెలిపారు. మిగతా 2లో...

## కలెక్షన్లపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదా?

- పసికందు మృతి...
- ప్రభుత్వంపై జగన్ ఫైర్
- కుయ్ కుయ్ మూగబోతోందంటూ జగన్ విమర్శ
- పసికందు మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్



2లో.

## ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి సందడి

- అమ్మవారిని దర్శించుకున్న మంత్రులు
- యేడు 20లక్షల మంది వస్తారని అంచనా
- హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి



విజయవాడ, సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)
ఈ ఏడాది దుర్గమ్మ దర్శనానికి సుమారు 20 లక్షల మంది వస్తారని అంచనా వేసినట్లు హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం దసరా ఉత్సవాల తొలిరోజు కావడంతో విజయవాడ నగరంలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. మిగతా 2లో...

## జీఎస్టీ నష్టాన్ని కేంద్రమే భరించాలి

- సింగరేణి కార్మికులకు రూ.819 కోట్లు బోనస్
- కాంట్రాక్ట్ కార్మికులకు కూడా..
- రాష్ట్రం రూ.7వేల కోట్లు నష్టపోతుంది
- మొత్తం లాభాలు రూ.6,394 కోట్లు
- కొత్త ప్రాజెక్టుల కోసం రూ.4,034 కోట్లు
- లాభాల వాటా ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి

2లో.



## డీఎస్సీ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి పవన్ ను ఆహ్వానించిన లోకేశ్



- ఈ నెల 25న డీఎస్సీ నియామక పత్రాల అందజేత...
- అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి పవన్‌తో మంత్రి లోకేశ్ భేటీ
- పలు అంశాలపై ఇరువురు నేతల మధ్య సంభాషణ

అమరావతి, సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)
ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సోమవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సభా కార్యక్రమాలకు విరామం ఇచ్చిన సమయంలో వీరిద్దరూ భేటీ అయి పలు కీలక అంశాలపై చర్చించుకున్నారు. ముఖ్యంగా, రాష్ట్రంలో ఇటీవల పూర్తయిన మెగా డీఎస్సీ-2025లో ఎంపికైన ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందించే కార్యక్రమానికి పవన్ కల్యాణ్‌ను మంత్రి లోకేశ్ ఆహ్వానించారు. ఈ నెల 25వ తేదీన డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయ కొలువుల భర్తీ ప్రక్రియను ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసింది. మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టులకు సంబంధించిన తుది ఎంపిక జాబితాను సెప్టెంబర్ 15న విడుదల చేసిన విషయం తెలిసిందే.
పవన్ ను కలిసి సందర్భంగా లోకేశ్ స్పందిస్తూ... గత ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయకపోగా, మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు ప్రత్యర్థులు దాదాపు 106 కేసులు వేశారని తెలిపారు. మిగతా 2లో...

## కాలుష్యకారక పరిశ్రమలపై దృష్టి పెట్టాల్సిందే

- పారిశ్రామివేత్తలు
- పారిపోయేలా ఉండరాదు
- పిసిబిని అడ్డం పెట్టుకుని
- వ్యక్తిగత ప్రయోజనాలు
- అధికారులను అప్రమత్తం
- చేసిన డిప్యూటి సిఎం పవన్



2లో.

## వారోత్సవాల వేళ మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ...

### ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత హతం?

- ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్
- భద్రతా బలగాల కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి
- మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు వికల్ప్
- ఘటనా స్థలం నుంచి ఏకే-47 రైఫిల్ స్వాధీనం



అమరావతి, సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)
మావోయిస్టు పార్టీ ఆవిర్భావ వారోత్సవాలు జరుపుకుంటున్న సమయంలో ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మిగతా 2లో...

# నా ఆలోచనంతా వ్యవసాయంపైనే

(మొదటి పేజీ తరువాయి)

అందుకే రకరకాల పంటలను ప్రోత్సహిస్తున్నామని, ఆక్వాను ప్రోత్సహిస్తున్నామని, వ్యవసాయాన్ని ఓ పవిత్రమైన కార్యక్రమంగా భావిస్తున్నామని తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా ఉంచేందుకు ప్రయత్నిస్తున్నామని, ఏ పంట వేస్తే గిట్టుబాటు ఉంటుందో చూసి ఆ పంటలు వేసేలా ప్రోత్సహిస్తామని చెప్పారు.

"ప్రతీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నెలకు ఒక్క రోజు పొలం దగ్గరకు వెళ్లి రైతులతో మాట్లాడాలి. అక్టోబరు నుంచి ప్రతీ నెలా రైతుల దగ్గరకు వెళ్లి వారి సమస్యలు విని పరిష్కారం చేస్తాం. ఈ మేరకు కార్యాచరణ రూపొందిస్తాం. ప్రజా ప్రతినిధులు రైతుల వద్దకు వెళ్లి... ప్రభుత్వం రైతుల గురించి ఎలాంటి ఆలోచన చేస్తోంది... వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడం కోసం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటోందని వివరించాలి. ప్రతీ ప్రజా ప్రతినిధి వ్యవసాయంపై దృష్టి పెట్టాలి. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నాం. పురుగు మందులు, ఎరువుల వాడకంలో దేశంలోనే రెండో స్థానంలో ఏపీ ఉంది. తెగుళ్లను గుర్తించి నివారణ చర్యల కోసం డ్రోన్లను వాడొచ్చు.

అమెరికా తీసుకున్న నిర్ణయం వల్ల ఆక్వాలో అగ్రస్థానంలో ఉన్న ఏపీ ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి. రైతులకు సంపద రావాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. సాగు ఖర్చులు తగ్గించడానికి సాంకేతికతతో రైతును ఆదుకుంటాం" అని స్పష్టం చేశారు.

"రైతులకు వాస్తవాలు చెప్పి పురుగుమందులు, ఎరువులు వాడుతుంటే వారికి అవగాహన కల్పించాలి. వరదలు, వర్షాలతో ఎరువు కొట్టుకుపోవటం వల్ల బూస్టర్ డోస్ ఇచ్చారు. రాష్ట్రంలో 1.16 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది అదనంగా పంట వేశారు. 25 శాతం మేర యూరియా ఎక్కువ వినియోగించారు. దాణా పెంచడానికి కూడా యూరియాను వినియోగించుకున్నారు. ఖరీఫ్ సీజన్ కు 16.70 లక్షల మెట్రిక్ టన్నుల మేర యూరియా అలాట్మెంట్ వచ్చింది. ప్రస్తుతం 5.54 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రంలో అందుబాటులో ఉంది. యూరియా ఎక్కువ వినియోగించటం వల్ల పాలు కూడా కలుషితం అవుతున్నాయి. యూకలిప్టస్, పసుపు లాంటి పంటలకు కూడా యూరియా వాడేస్తున్నారు. రాష్ట్రంలో హెక్టారుకు సగటున 255 కేజీల మేర యూరియా వినియోగం జరుగుతోంది. తద్వారా భూగర్భజలాలు కలుషితం అవుతున్నాయి. భూసారం కూడా దెబ్బతింటోంది.

ప్రజారోగ్యంతో పాటు పంట ఆరోగ్యంపై కూడా తీవ్రమైన ప్రభావం పడుతోంది. కొత్త తెగుళ్లతో పంటలు దెబ్బతింటున్నాయి. రసాయనాలు, యూరియా అధిక వినియోగంపై రైతుల్ని చైతన్యపర్చాల్సి ఉంది. ఫెర్టిలైజర్ల వినియోగం వల్ల మార్కెట్ ఉండదు. పీఎం ప్రణామ్ కింద రసాయన ఎరువుల వినియోగం తగ్గించిన రైతులకు రూ.800 సబ్సిడీ నేరుగా రైతుల ఖాతాకే బదిలీ చేస్తాం. టెస్టింగ్ అండ్ ట్రేసింగ్ వల్ల రైతులు నష్టపోకూడదు. బాధ్యతలేని నాయకులు ఎరువులు ఇవ్వలేదని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. సర్టిఫికేషన్ ఇచ్చిన ఆహారాన్నే తీసుకుంటున్న ఆ నేతలు రైతులను మోసగిస్తున్నారు. రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న రైతు ప్రభుత్వం కూటమిది. రైతులు ఉత్పత్తి చేసే పంటలపై శ్రద్ధపెట్టాలి, సేంద్రీయ ఎరువులు ఉపయోగించి, రసాయన పురుగు మందులు తగ్గించి నాణ్యమైన ఉత్పత్తులు పండిద్దాం" అని చంద్రబాబు చెప్పారు.

"సమర్థ నీటి నిర్వహణ కారణంగా అన్ని రిజర్వాయర్లల్లో నీటితో కళకళలాడుతున్నాయి. నెల్లూరులో ఎప్పుడూ ఒక పంటే వేస్తారు. ఈసారి అక్కడ రెండు పంటలు వేశారు. రైతులకు సమృద్ధిగా నీరు అందుతుండడంతో పంటలు విరివిగా వేస్తున్నారు. అదే దిశలో మేమూ రైతు సంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకుంటున్నాం. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద రూ.20 వేలు రైతుల ఖాతాలో వేస్తున్నాం. తొలి విడతగా రూ.7 వేల చొప్పున మొత్తంగా రూ.3,173 కోట్లు రైతుల ఖాతాలో వేశాం. ఉల్లి ధరలు పడిపోతే హెక్టారుకు రూ.50 వేల నష్ట పరిహారం ప్రకటించాం. ఈ స్థాయిలో ఉల్లి పంటకు నష్టపరిహారం గతంలో ఏ ప్రభుత్వమూ ఇవ్వలేదు. అలాగే టమాటో ధర పడిపోయినా ప్రభుత్వం 1267 మెట్రిక్ టన్నుల టమాటాలను కొనుగోలు చేసి రైతులను ఆదుకుంది. మామిడికి రూ.194 కోట్ల మేర అదనంగా చెల్లింపులు చేసి రైతును ఆదుకున్నాం. మిర్చి, కోకో, పత్తి, పొగాకు రైతులను అన్ని రకాలుగా ఆదుకున్నాం. ప్రకృతి సేద్యాన్ని కూడా పెద్ద ఎత్తున ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. సమర్థ నీటి నిర్వహణ ద్వారా ప్రతీ ఎకరాకూ నీటిని ఇచ్చేలా కార్యాచరణ చేపట్టాం.

అగ్రిటెక్ లో భాగంగా వ్యవసాయ యాంత్రీకరణకు ఎక్కువ ప్రాధాన్యతను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోంది. కిసాన్ డ్రోన్స్ ద్వారా రైతులకు సేవలు అందిస్తున్నాం. రుతుపవనాల కారణంగా ఈసారి చాలా చోట్ల భారీ వర్షాలు కురిశాయి. మైక్రో ఇరిగేషన్, డ్రిప్ ఇరిగేషన్ లో ఏపీ దేశంలోనే నెంబర్ వన్ గా ఉంది. అనంతపురంలో అమలు చేసిన మైక్రో, డ్రిప్ ఇరిగేషన్ ను నమూనాగా తీసుకుని ప్రధాని మోదీ గుజరాత్ లో అమలు చేశారు. అందుకే దేశంలో ఈ రెండు రాష్ట్రాలు మైక్రో ఇరిగేషన్ రంగంలో అగ్రస్థానంలో ఉన్నాయి. 90 శాతం సబ్సీడిని మైక్రో ఇరిగేషన్ వినియోగించే రైతులకు అందిస్తున్నాం. మైక్రో ఇరిగేషన్ ద్వారా లక్ష హెక్టార్లకు 15 టీఎంసీల నీరు ఆదా అవుతుంది. ఏడేళ్లలో 105 టీఎంసీల నీరు ఆదా అయినట్టే. అలాగే రూ 434 కోట్ల విలువైన 10,871 లక్షల కిలోవాట్ల విద్యుత్ ఆదా అవుతుంది. అలాగే 364 లక్షల పని దినాలు కూడా ఆదా చేసుకున్నట్టే. దీని విలువే రూ.1820 కోట్ల మేర ఉంటుంది. 35 వేల టన్నుల యూరియా కూడా రైతులకు ఆదా అవుతుంది. మొత్తంగా రూ.8 వేల కోట్ల అదనపు ఆదాయాన్ని రైతులు సాధించినట్టే. ఉద్యాన రంగానికి సంబంధించి క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోంది. ఫుడ్ ప్రాసెసింగ్ పైనా ప్రధానంగా దృష్టి పెట్టాం. ఈ రంగంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా గరిష్టంగా ఆదాయం సాధించే అవకాశం ఉంది" అని చంద్రబాబు వివరించారు.

## పరకామణి చోరీపై సిట్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

పైగా ఇంత పెద్ద నేరానికి 41 సీఆర్పీసీ నోటీస్ ఇచ్చారన్నారన్నారు. ఇప్పుడు దేవుడే బయటకు తీశారని అన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేట్‌పరం చేయడం లేదని.. కేవలం పీపీపీ మోడ్‌లో వెళ్తున్నామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. రోడ్లు కూడా అదే విధానంలో చేస్తున్నామని అన్నారు. పులివెందులలో జగన్ కనీసం కాలేజీ కట్టలేదన్నారు. దీనిపై అసెంబ్లీ, శాసన మండలిలో ప్రభుత్వ వైఖరి స్పష్టం చేస్తామని చెప్పారు. అమ్మ అన్నం పెట్టదు... అడుక్కు తిననివ్వదు అన్నట్టు- జగన్ వైఖరి ఉందని ఎద్దేవా చేశారు. 1994లో చంద్రబాబు కాంగ్రెస్ వారి మాట వినుంటే స్టేట్‌లో ఇన్ని ఇంజనీరింగ్ కళాశాలలు వచ్చేవా అని ప్రశ్నించారు. అదే ప్రిజనరీ, విజనరీకి ఉన్న తేడా అని అన్నారు. విశాఖకు త్వరలో టీసీఎస్ వస్తుందని.. ఇప్పటికే టీసీఎస్‌లో రిక్రూట్‌మెంట్ ప్రారంభమైందని తెలిపారు. జీఎస్టీ కొత్త విధానం వల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని.. దీని ద్వారా సొసైటీ-లోకి డబ్బు వస్తుందన్నారు. అలాగే ఆర్థిక పురోగతి ఉంటు-ందని... ఫలితంగా పన్ను చెల్లింపు కూడా ఉంటుందని వెల్లడించారు. మూడు నెలల్లో కాలేజీ ఫీజ్ రీయింబర్స్ మెంట్ మూడు బకాయిలు వెంటనే చెల్లిస్తామని ప్రకటించారు. జగన్ హయాంలోని మూడు నెలలు బకాయిలు ఏం చేయాలనేది త్వరలోనే నిర్ణయిస్తామని తెలిపారు. తమ హయాంలో ఉన్న మూడు నెలలు క్లియర్ చేసి ఆ తరువాత -టైమ్ షెడ్యూల్‌లో ఇచ్చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రతీ విద్యా సంవత్సరం ప్రారంభంలో డీఎస్సీ ఉంటుందని ప్రకటించారు. పరిశ్రమలకు అవగాహన ఒప్పందం చేసుకోవడం కాదని.. వెంటనే గ్రౌండ్ చేయడంపై దృష్టి పెట్టామన్నారు. పరిశ్రమలు తీసుకొచ్చేందుకు తాము మూడు సూత్రాలు చెబుతున్నామని చెప్పారు. చంద్రబాబు విజినరీ, సమర్థ నాయకత్వం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్‌లను తాము విదేశాల్లో చెబుతున్నామన్నారు. టీసీఎస్‌కు మిలీనియం బ్లాక్‌లో ఇచ్చామని... మిగతా కంపెనీలకూ తాము అలానే ఇస్తున్నామని తెలిపారు.?

## కలెక్షన్లపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదా?

### పసికందు మృతి... ప్రభుత్వంపై జగన్ ఫైర్

అమరావతి, సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్) 108 అంబులెన్స్ సరైన సమయానికి రాకపోవడంతో ఓ పసికందు ప్రాణాలు కోల్పోయిందంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన అత్యవసర సేవలను ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు ఘటనకు సంబంధించిన వీడియోను తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసి, ప్రభుత్వ తీరును తప్పుబట్టారు."కుయ్.. కుయ్.. మూగబోతోంది. ప్రజల ప్రాణాలు పోతున్నాయి. ప్రజల ప్రాణాలకు భరోసా ఇచ్చే 108 సర్వీసులకు చంద్రబాబు ప్రభుత్వం ఉరివేస్తోంది. పాడేరు సమీపంలోని ముల్లుమెట్టకు చెందిన నిండు గర్భిణీని ఆస్పత్రికి తరలించేందుకు 108 రాకపోవడంతో ఆటోను ఆశ్రయించాల్సి వచ్చింది. చివరకు ఆటోలోనే ప్రసవం జరిగింది. వైద్యం అందక ఆటోలోనే శిశువు మరణించింది. వైసీపీ హయాంలో అంబులెన్స్‌లు, పట్టణ ప్రాంతాల్లో ఫోన్ చేసిన 15 నిమిషాల్లోగా 108 రావాలన్న నిబంధన ఉంటే, దాన్ని అధిగమిస్తూ 12-14 నిమిషాల్లోనే చేరుకునేవి. గ్రామీణ ప్రాంతాల్లో 20 నిమిషాల్లో చేరుకోవాలని నిబంధన ఉంటే, 16-17 నిమిషాల్లోనూ, గిరిజన ప్రాంతాల్లో 30 నిమిషాల్లో చేరుకోవాలని నిబంధన ఉంటే, దీన్నికూడా అధిగమిస్తూ 22 నిమిషాల్లోనే చేరుకుని 108లు సేవలందించాయి. మరి ఎందుకు ఇప్పుడు చేరుకోవడం లేదు? ఫోన్ చేసినా ఎందుకు రావడం లేదు? ప్రభుత్వం అన్నది పనిచేస్తేనేకదా! కలెక్షన్ల మీద తప్ప ప్రజలమీద ధ్యాస ఉంటేకదా!" అని విమర్శించారు.

## స్వదేశీ ఉత్పత్తులనే విక్రయించండి

**● జీఎస్టీ సంస్కరణలు... లేఖను విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జీఎస్టీ సంస్కరణలపై ఒక లేఖను విడుదల చేశారు. ఈరోజు నుంచి దేశవ్యాప్తంగా జీఎస్టీ పండుగ ప్రారంభమైందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ సంస్కరణలు రాబోయే తరాల ప్రజల్లో పొదుపును పెంచుతాయని ఆయన అన్నారు. ఈ సంస్కరణల ద్వారా రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి ప్రజలు, వ్యాపారులు, ఎంఎస్ఎంఈలతో సహా అన్ని వర్గాల ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరుతుందని హామీ ఇచ్చారు.జీఎస్టీ సంస్కరణలు ఆర్థిక వృద్ధితో పాటు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయని, ప్రతి రాష్ట్రం యొక్క ప్రగతిని వేగవంతం చేస్తాయని ఆయన వెల్లడించారు. ఆర్థిక వ్యవస్థ సరళీకృతం కావడంతో పాటు వ్యాపార నిర్వహణ సులభతరం అవుతుందని తెలిపారు. తమ ప్రభుత్వ కార్యక్రమాల కారణంగా కొన్నేళ్లలోనే 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అన్నారు.ఆదాయపు పన్నును రూ. 12 లక్షల వరకు మినహాయించడం, జీఎస్టీ సంస్కరణల వంటి కార్యక్రమాలతో ప్రజలకు ఒక్క ఏడాదిలోనే రూ. 2.50 లక్షల కోట్ల డబ్బు ఆదా కానుందని తెలిపారు. జీఎస్టీ సంస్కరణలు స్థానిక తయారీ రంగాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు. దుకాణదారులు స్వదేశీ తయారీ ఉత్పత్తులనే విక్రయించాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు. ప్రజలు కూడా స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రాష్ట్రాలు పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని కల్పించాలని సూచించారు.

## వారోత్సవాల వేళ మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ...

(మొదటి పేజీ తరువాయి)

ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మరణించారు. మృతుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు వికల్ప్ కూడా ఉన్నట్లు బలమైన ప్రచారం జరుగుతోంది.వివరాల్లోకి వెళితే, నారాయణపూర్ జిల్లాలోని అబూజ్‌మాడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో ఇద్దరు మావోయిస్టులు హతమయ్యారు. వీరిలో ఒకరు కీలక నేత వికల్ప్ అని అధికారులు అనుమానిస్తున్నారు.ఈ ఘటనపై బస్తర్ ఐజీ సుందర్ రాజ్ స్పందించారు. ఘటనా స్థలం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌తో పాటు మరికొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన ధృవీకరించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని, ఆపరేషన్ పూర్తయ్యాక మరిన్ని వివరాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు. పార్టీ వారోత్సవాల సమయంలో కీలక నేత హతమయ్యాడన్న వార్త మావోయిస్టు వర్గాల్లో కలకలం రేపుతోంది.

## డీఎస్సీ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి పవన్ ను ఆహ్వానించిన లోకేశ్

(మొదటి పేజీ తరువాయి) కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన మాట నిలుపుకుందని అన్నారు. దీనివల్ల ఏళ్ళ తరబడి ఎదురుచూస్తున్న నిరుద్యోగ టీచర్ల కలలు సాకారం అయ్యాయని మంత్రి లోకేశ్ వివరించారు. ప్రభుత్వ, పురపాలక, గిరిజన సంక్షేమ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఖాళీల భర్తీ కోసం ఈ ఏడాది ఏప్రిల్ 20న ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ పోస్టులకు రాష్ట్రవ్యాప్తంగా 3,36,300 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. జూన్ 6 నుంచి జులై 2 వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలను పకడ్బందీగా నిర్వహించారు. అనంతరం టెట్ స్కోర్‌కు 20 శాతం వెయిటేజీ ఇస్తూ, ధృవపత్రాల పరిశీలన పూర్తి చేసి తుది జాబితాను రూపొందించారు.ప్రస్తుతం ఎంపికైన అభ్యర్థుల వివరాలు అధికారిక వెబ్‌సైట్‌తో పాటు అన్ని జిల్లాల కలెక్టర్, విద్యాశాఖాధికారి కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నాయి. నియామక ప్రక్రియ చివరి అంకానికి చేరుకోవడంతో, అభ్యర్థులకు నియామక పత్రాలు అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనుంది.

## ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి సందడి

(మొదటి పేజీ తరువాయి)



ఎపి మంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖర్‌బాబు, తదితరులు దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం అనిత మీడియాతో మాట్లాడుతూ ... తెలుగు ప్రజలందరికీ ఆమె దసరా ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. అంగరంగ వైభవంగా అమ్మవారి దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయన్నారు. జనాల కోసం తగిన ఏర్పాట్లు- చేశామని, మొత్తం 36 విభాగాల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు- చేశారని, 4,500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు- చేసినట్లు- వివరించారు.

# జీఎస్టీ నష్టాన్నికేంద్రమే భరించాలి

### సింగరేణి కార్మికులకు రూ.819 కోట్లు బోనస్ -కాంట్రాక్ట్ కార్మికులకు కూడా..

హైదరాబాద్ సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్) జీఎస్టీ శ్లాబు రేట్ల కుదింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.7వేల కోట్ల ఆదాయా న్ని కోల్పోతుందనీ, దాన్ని కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్రం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని రాష్ట్రాలపై భారం వేయడం సరికాదనీ, వచ్చే ఐదేండ్ల వరకు కేంద్రం వయబిలిటీ గ్యాప్ ఫండ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సింగరేణి కార్మికులకు లాభాల వాటా ప్రకటన కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సింగరేణి కార్మికులకు లాభాల వాటాలో 34 శాతాన్ని బోనస్‌గా ప్రకటిం చారు. దీనికోసం రూ.819 కోట్లు కేటాయిం చామని వివరిం చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సంస్థ మొత్తం నికర లాభాలు రూ. 6,394 కోట్లు కాగా, దానిలో కొత్త ప్రాజెక్టుల కోసం 4,034 కోట్లు కేటాయించామని చెప్పారు. మిగిలిన రూ.2,360 కోట్లు నికర లాభాల్లో 34 శాతం సొమ్మును (రూ.819 కోట్లు) లాభాల వాటా బోనస్‌గా చెల్లిస్తున్నామని చెప్పారు. సంస్థలోని 41 వేల మంది పర్మినెంట్ కార్మికులకు సగటున ఒక్కొక్కరికి రూ. 1,95,610 లక్షలు బోనస్‌గా వస్తుం దనీ, గతేడాదితో పోలిస్తే రూ.8,289 అధికంగా బోనస్ చెల్లిస్తున్నామన్నారు.

అలాగే సంస్థలోని 30 వేలమంది కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చొప్పున బోనస్ ఇస్తామన్నారు. గత ఏడాది వీరికి రూ.5వేలు చొప్పున బోనస్ చెల్లించామని తెలిపారు. తెలంగాణలో గనులన్నీ సింగరేణికే దక్కేలా చూస్తామని సీఎం హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో సత్తుపల్లి, కోయగూడెం ఓపెన్ కాస్ట్ బ్లాకులను



వేలంపాటలో ప్రయివేటు వ్యక్తులు పొందారనీ, ఇది సింగరేణికి తీవ్ర నష్టాన్ని తెచ్చిపెట్టిందని చెప్పారు. వీటిని కూడా సింగరేణికి కేటాయించాలని కార్మికులు కోరారనీ, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆ ప్రయత్నం చేస్తామన్నారు. ప్రయివేటు సంస్థలతో ధీటుగా సింగరేణి సంస్థ అభివృద్ధి చెందాలనీ, దానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఓపెన్ మార్కెట్లో ఇతరుల కంటే తక్కువ ధరకు బొగ్గు అమ్మే స్థాయికి సంస్థ ఎదగాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే బొగ్గు బ్లాకుల వేలంపాటలో పాల్గొని కొత్త బ్లాకులు సాధించాలని సింగరేణికి దిశానిర్దేశం చేశారు. కీలక ఖనిజాన్వేషణ రంగంలో సంస్థ ముందడుగు వేసిందని అభినందించారు. సంస్థ భవిష్యత్ విస్తరణ, అభివృద్ధి కోసం నికర లాభాల్లో రూ. 4,034 కోట్లు కొత్త ప్రాజెక్టుల కోసం కేటాయించామన్నారు. సంస్థ అభివృద్ధికి కార్మికులు, కార్మిక సంఘాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్వాగతోపన్యాసం చేసిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో ఒడిశా రాష్ట్రంలో నైని బ్లాకును సాధించామనీ, కీలక ఖనిజాన్వేషణ రంగంలోకి ప్రవేశించామని తెలిపారు. కేంద్రం నిర్వహించే కొత్త బ్లాకుల వేలంలో కొత్త కొత్త బొగ్గు బ్లాకుల్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ 2వేల సంవత్సరం నుంచి లాభాల వాటా బోనస్‌ను కార్మికులకు చెల్లిస్తున్నదని తెలిపారు. ఏటా ఆ శాతం పెరుగుతూ వస్తున్నదని చెప్పారు. కోల్ ఇండియా ప్రకటించే బోనస్‌ను దీపావళికి పంపిణీ చేస్తామన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాలరావు, షబ్బీర్ అలీ, పార్లమెంటు సభ్యులు పి. బలరాంనాయక్, రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, శ్రీమతి మట్టా రాగమయి, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, గండ్ర సత్యనారాయణ, గడ్డం వినోద్, దానం నాగేందర్, గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మెన్ జనక్‌ప్రసాద్, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి నరసింహులు, సింగరేణి డైరెక్టర్లు కే వెంకటేశ్వర్లు, ఎం తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్ బి వెంకన్న, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ మరియు మార్కెటింగ్ టి. శ్రీనివాస్, జనరల్ మేనేజర్ పర్సనల్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

# కాలుష్యకారక పరిశ్రమలపై దృష్టి పెట్టాల్సిందే

**పారిశ్రామివేత్తలు పారిపోయేలా ఉండరాదు**

**పిసిబిని అడ్డం పెట్టుకుని వ్యక్తిగత ప్రయోజనాలు**

**అధికారులను అప్రమత్తం చేసిన డిప్యూటి సిఎం పవన్**

అమరావతి, సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్) పీసీబీని అడ్డుపెట్టుకొని వ్యక్తిగత ప్రయోజనాలు పొందాలని భావించే వారి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే.. కాలుష్యాన్ని నియంత్రించేలా ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. కానీ, పారిశ్రామికవేత్తలు పారిపోయే పరిస్థితి తీసుకురాకూడదని తెలిపారు. అటవీ,



పర్యావరణశాఖ ముఖ్య కార్యదర్శితో అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో పవన్ సమావేశమయ్యారు. తెదేపా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు చేసిన ఆరోపణలపై మరోసారి సమీక్షించారు. గత ప్రభుత్వంలో అలాంటి తప్పిదాలు చోటు-చేసుకున్నాయని గుర్తు చేశారు. ఎల్జీ పాలిమర్స్ లాంటి సంస్థలలో చోటు- చేసుకున్న ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్నారు. విశాఖ ప్రాంతంలో ఫార్మా సంస్థలు ఉన్నాయని, వాటిలో కాలుష్య నియంత్రణ నిబంధనల అమలుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. నిబంధనల అమలులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభించిన తొలి రోజుల్లోనే పీసీబీపై సమీక్షించి దిశా నిర్దేశర చేశామని వ్యాఖ్యానించారు. భావితరాలకు సాధ్యమైనంత స్వచ్ఛమైన గాలి, నీరు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణ మండలిని బలోపేతం చేయాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది విధులపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. పీసీబీని అడ్డుపెట్టు-కొని వ్యక్తిగత ప్రయోజనాలను పొందాలని భావించేవారి

విషయంలో జాగరూకతతో వ్యవహరించాలని దిశానిర్దేశర చేశారు. ఏపీలో పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే... కాలుష్యాన్ని నియంత్రించేలా ముందుకు వెళ్లాలని మార్గనిర్దేశర చేశారు పవన్ కల్యాణ్. అలా అని పారిశ్రామికవేత్తలను పారిపోయే పరిస్థితి తీసుకురాకూడదని చెప్పుకొచ్చారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888
మంగళవారం 23 సెప్టెంబర్ 2025

# సంస్కృతి, సాంప్రదాయాలతో ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు

**- అశ్వయుజ శుద్ధ పాడ్యమి రోజున ప్రారంభమై తొమ్మిది రోజులు కొనసాగనున్న బతుకమ్మ ఉత్సవాలు**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22( రిపబ్లిక్ న్యూస్ )**

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆదివారం అశ్వయుజ శుద్ధ పాడ్యమి రోజున అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా "ఎంగిలిపూల బతుకమ్మ" తో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తంగేడు, గునుగు, బంతి,తామర, మందార వివిధ రకాల గడ్డి పూలతో బతుకమ్మను పేర్చి, గౌరీ దేవికి అత్యంత ప్రీతిపాత్రమైన అటుకులతో తయారు చేసిన నైవేద్యం తో వాడలోని విశాల ప్రాంతంలో మహిళలంతా బతుకమ్మలను చేర్చి సాంప్రదాయ పద్ధతిలో "ఒక్కేసి పువ్వేసి చందమామ " అంటూ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ కోలాటాలతో బతుకమ్మ వేడుకలను వైభవోపేతంగా ఆరంభించారు. తెలంగాణ సంస్కృతిని,



సాంప్రదాయాన్ని, ఆచార వ్యవహారాలను ఆరాధిస్తూ,పుడమి తల్లి విశిష్టతను కీర్తిస్తూ తొమ్మిది రోజులు కొనసాగే పండుగ బతుకమ్మ పండుగ. బతుకమ్మ పండుగ మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ తో ప్రారంభమై అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ,



నాన బియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్న ముద్దల బతుకమ్మ, ఈనెల 29న లేదా 30 న "సద్దుల బతుకమ్మ" తో బతుకమ్మ వేడుకలు ముగుస్తాయి.

# కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**మల్లాపూర్ సెప్టెంబరు 23 (రిపబ్లిక్ న్యూస్)**





మల్లాపూర్ మండలంలోని వెంకట్రావుపేట్ గ్రామంలో ఇటీవల క్యాన్సర్ బారిన పడిన దాసరి వెంకవ్వ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎల్లలా నర్సరెడ్డి, మరియు మన తెలంగాణ రిపోర్టర్ మీడిదొడ్డి మల్లేష్ ని వారి స్వగృహంలో పరమర్శించారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లని పరిశిలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ అంతడుపుల పుష్పలత నరసయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిరిపురం రవీందర్,కోటగిరి ఆనంద్ గౌడ్, కంచి రాజు, అబ్బురి నాగరాజు, వెంకట్రావుపేట మాజీ సర్పంచ్ ఆనంద్ గౌడ్, మిట్టపెల్లి జలపతి రెడ్డి, బాలసాని రాములు, పారుపాటి లక్ష్మణ్, సంత తుక రెడ్డి, రఫీ, యూత్ కాంగ్రెస్ నాయకులు పోతే శేఖర్,గుగ్లావత్ రాజేందర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల దుర్గ మాతను దర్శనం చేసుకొన్నా
# మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్

**మెదక్ జిల్లా (రిపబ్లీ క్ న్యూస్ మెదక్ ) సెప్టెంబర్ 22**



మెదక్ జిల్లా కేంద్రమైన ఎంతో ప్రసిద్ధిగాంచినటువంటి ఏడుపాయల వన దుర్గ మాత శరన్న నవరాత్రులను పురస్కరించుకొని మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అందరూ బాగుండాలని కోరుకుంటూ అదేవిధంగా తొమ్మిది రోజులుగా జరిగే నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రజలు భాగస్వాములై అమ్మవారి ఉత్సవాలలో తమ తమ సమయానుకూలంగా అమ్మవారి యొక్క దర్శనాన్ని సద్వినియోగపరచుకొని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరద ఉండాలనిప్రభావిత ప్రాంతాల్లోకి ఆ ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకునేలా పోలీసులు ప్రజలకు సహకరించే విధంగా ఆలయ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చూడాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## రాయికల్ పట్టణం కేశవనాద ఆలయంలో
# దుర్గా శరన్నవరాత్రుల ఉత్సవాలు



**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 22, ( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో కేశవనాత ఆలయం దుర్గనవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాతను హనుమాన్ టెంపుల్ నాగారం వీధి నుండి పెద్ద ఎత్తున ఊరేగింపు గా వచ్చిన మహిళలు పెద్ద ఎత్తున దుర్గామాత స్వాములు గ్రామ ప్రముఖులు ఊరేగింపులో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షులు మచ్చ శ్రీధర్ ఉపాధ్యక్షులు ఏణగందుల శ్రీనివాస్ గౌడ్ కార్యదర్శి మహేందర్ రెడ్డి బత్తిని నిరంజన్ పాల్గొన్నారు

# తొలగించిన PACS చైర్మన్ లను తిరిగి నియామిస్తూ హైకోర్టు ఉత్తర్వులు



**మల్లాపూర్ సెప్టెంబరు 23(రిపబ్లిక్ న్యూస్)**

మల్లాపూర్ మండలంలోని సిరిపూర్, చిట్టాపూర్, మల్లాపూర్ సింగిల్ విండో చైర్మన్లను తొలగిస్తూ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిని సవాల్ చేస్తూ మండలంలోని సిరిపూర్ చిట్టాపూర్ మల్లాపూర్ సహకార సంఘాల చైర్మన్లు హైకోర్టును ఆశ్రయించారు. యధావిధిగా పాత చైర్మన్లనే తిరిగి కొనసాగించాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేయడంతో, స్థానిక భరతమాత విగ్రహం వద్ద బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బాణసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాస్, మాజీ జడ్పిటిసిలు సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డీలర్ మల్లయ్య, మాజీ యంపిపి కాటిపల్లి సరోజన ఆదిరెడ్డి, మల్లాపూర్ పి.ఎ.సి.యస్.చైర్మన్ వెంపేట నర్సారెడ్డి, మాజీ సర్పంచు బిట్ల నరేష్, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ పట్టణానికి చెందిన జగిత్యాల్ జిల్లా అధ్యక్షులుగా ప్రసన్నకుమార్

**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 22,( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన కురిసెంగ ప్రసన్ కుమార్ ను ఆదివాసి తోటి సంక్షేమ సేవా సంఘం జిల్లా అధ్యక్షులుగా నియమించినట్లు రాష్ట్ర కన్వీనర్ అత్రం కమల్ మనోహర్ ప్రకటించారు గత అనేక సంవత్సరాలుగా ప్రసన్నకుమార్ తోటి కుల హక్కుల కోసం చేస్తున్న ఉద్యమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆయన ను అధ్యక్షుడిగా ప్రకటించినమని తెలిపారు సందర్భంగా ప్రసన్నకుమార్ మాట్లాడుతూఆదివాసులలోనే మొదటి తరంగా ఉన్న పి టి జి ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని జగిత్యాల జిల్లాకు ఐటిడిఏ అనుసంధానం చేయాలని, ఫేక్ కుల సర్టిఫికెట్లు పొందుతున్న వారిపై, మౌలిక వసతులతో పాటు గృహ ఆదాయ సౌకర్యాలు కల్పన కోసంకృషి చేస్తానని ఆయన తెలిపారు

# చల్ గల్ వాలంతరీలో స్టేడియం కోసం స్థలం కేటాయించండి

**- మంత్రి శ్రీహరిని కోరిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియం క్రిడల నిర్వహణ కు ఇరుకుగా మారిందని, చల్ గల్ వాలంతరిలో 10 ఎకరాల స్థలం స్టేడియం కోసం కేటాయించాలని క్రీడలు, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకటి శ్రీహరిని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కోరారు. సోమవారం హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మంత్రి ని కలిసి వినతి పత్రం అందజేశారు. జగిత్యాల పట్టణం నడి మధ్యలో ఉన్న వివేకానంద మినిస్టేడియం మధ్యలో ఇండోర్ స్టేడియం ఉండడంతో ఇరుకుగా మారిందన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలకు మైదానం సరిపోవడం లేదని పేర్కొన్నారు. చల్ గల్ వాలంతరిలో 10 ఎకరాల స్థలాన్ని కేటాయించి, మిని స్టేడియం నిర్మాణం చేయిస్తే జగిత్యాల, రాయి కల్, కోరుట్ల, కథలాపూర్, ధర్మపురి ప్రాంతాల ప్రజలకు, క్రీడాకారులకు ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. వాలంతరి కి చైర్మన్ గా ముఖ్యమంత్రి ఉండడం, అలాగే సి. ఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కూడా గతంలో కోరడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించి తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు.

# గంజాయి సాగు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

**ఇచ్చోడ సిఐ బండారి రాజు - 23 గంజాయి మొక్కలు స్వాధీనం.**

**పంట చేలలో గంజాయి పండిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు, అరెస్టు, రిమాండ్.**

**ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు.**

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే గత రెండు రోజుల్లో గుడిహత్నూర్ మరియు సిరికొండ ప్రాంతాలలో పంట చేలలో గంజాయి మొక్కలు పండిస్తున్న ముగ్గరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని ఇచ్చోడా సీఐ బండారి రాజు తెలియజేశారు. గంజాయి యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, దేశ భవితవ్యం డ్రగ్స్ గంజాయి వల్ల చెడిపోతాయని గంజాయికి దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి పండించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటూ, కఠినమైన పోలీసు చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గంజాయి పండించిన వారిపై ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు. గంజాయి పండించడం, వ్యాపారం చేయడం, సేవించడం, రవాణా చేయడం చట్ట విరుద్ధం, ఉల్లంఘించిన వారిపై పోలీసు చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడిహత్నూర్ నందు ఇద్దరు వ్యక్తులు తండ్రీ కొడుకుల పై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి పది గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించడం జరిగింది. అదేవిధంగా సిరికొండ నందు ఒక్కరి వద్ద 13 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకొని సిరికొండ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగింది అని తెలిపారు. గంజాయిని జిల్లాలో కనుమరుగు చేసే విధంగా జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిహత్నూర్ ఎస్సై ఎల్ శ్రీకాంత్, సిరికొండ ఎస్సై పూజ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య చికిత్స శిబిరం

**- కంటి ఆపరేషన్ కోసం 51 మందిని రేకుర్తి ఆసుపత్రికి తరలింపు**

**చెన్నూర్, సెప్టెంబర్ 22. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**




డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి కరీంనగర్ వారి సౌజన్యంతో, చెన్నూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, సోమవారం రోజున సాయిరాం ఫంక్షన్ హాల్ వద్ద, ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం ఏర్పాటులో 134 మంది పేరు నమోదు చేసుకొని బీపీ షుగర్ కంటి పరీక్షలు అనంతరం 51 మంది కంటి ఆపరేషన్ కోసం అర్హత సాధించారు. వారిని ఉచిత కంటి ఆపరేషన్ కోసం రేకుర్తి ఆసుపత్రికి తరలించినట్లు, చెన్నూరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జాడి తిరుపతి తెలిపారు. ఉచిత కంటి ఆపరేషన్ కోసం మిగతా వారిని బుధవారం రోజున పంపియడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ లయన్స్ క్లబ్ సభ్యులు కార్యదర్శి లయన్ సౌడం శ్రీనివాస్, కోశాధికారి నిమ్మల సాగర్, జోన్ చైర్ పర్సన్ లయన్ మోదుగుపురం వెంకటేశ్వర్, ఐ క్యాంపు కు చైర్ పర్సన్ లయన్ కుంభం మల్లికార్జున్ రెడ్డి, లయన్ జక్కుల సత్యనారాయణ, లయన్ బెల్లంపల్లి నాగరాజు గౌడ్, లయన్ పెద్దింటి పున్నం లయన్ కప్ప ప్రతాప్ సింగ్, సామాజిక సంఘ సేవకర్తలు కొల్లూరి శంకర్, లట్టి రాజబాబు, రాపల్లి సత్యం, తాండ్ర రాజేష్, ఎం.ఎల్.హెచ్.పి దేవ, సిస్టర్స్ హరితరెడ్డి, సుధ, ఆశ సిబ్బంది స్వప్న, లక్ష్మీ స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుకకు పర్మిషన్ చెక్ టైమ్ ఉంది!!
# కానీ ప్రజా సమస్యల పరిష్కరించే సమయం లేదు?

**యాలాల మండలం లోనీ పలు గ్రామాల ప్రజల ఆరోపణ !!**

**యాలాల సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**

యాలాల మండల తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులపై ప్రజలు అనేక ఆరోపణలు చేస్తున్నారు. మండలంలో ఇసుక రవాణాకు పర్మిషన్ కు ఇచ్చే టైమ్ ఉంటుందని. కానీ ప్రజల సమస్యలు అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని అధికారులపై విమర్శలు ప్రజలు చేస్తున్నారు ముఖ్యంగా పంచనామా, వ్యవసాయ రైతుల పనులను చెయ్యకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇందుకు ఉదాహరణ ఒక గ్రామం లో రైతు రిజిస్ట్రేషన్ కొరకు స్లాట్ బుక్ చేసుకుంటే రిజిస్ట్రేషన్ అయినా కానీ ఒక ప్రజా ప్రతినిధి ఫోన్ చేయటం వల్ల ఆ రైతు డాకుమెంట్స్ ఇవ్వడం లేదు. అలాగే ఆర్. ఐ. లు రెండు గ్రామాల లో చేసిన పంచానామాను నమ్మక అధికారి మళ్ళీ పంచనామా చేయించారు. ఇప్పటి వరకు ఆర్. ఐ. లు పంపిన ఫైల్స్ సుమారు 50 నుండి 60 వరకు పెండింగ్ లోనే ఉన్నాయి అవి క్లియరెన్స్ కావడం లేదు ఎందుకో. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే



మండల ప్రజలు పనులు కాకా తీవ్ర అసహనానికి గురవుచున్నారు. ఇంకో విషయం ఇక్కడ గమనించాల్సింది కార్యాలయం సమయం అయిపోగానే ఇంటికి వెళ్లే అధికారులు రాత్రి 9: 00 గంటలయినా ఇసుక అనుమతుల కొరకు ఇక్కడే తిష్ట వేస్తున్నారు. ఈ విదంగా ఇసుక పర్మిషన్ ఇస్తున్నామనే విషయం ఇసుక రవాణా దారులకు ముందే తెలవడం తో వారు మరుసటి రోజు ఉదయం 5 గంటలకే ఇసుక తరలించుటకు వాగులోకి వెళ్తున్నారు. ఈ విధంగా మూడు రోజుల క్రితం వాగులోకి వెళ్లిన ట్రాక్టర్ లను




పర్మిషన్ లభించక పోవడం చేత పోలీసులు వాటిని పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసులు నమోదు చేశారు. ఇక్కడ రైతులు ఇసుక పర్మిషన్ కు ఇచ్చే శ్రద్ధ ఇతర పనులు మీద లేదని వాపోతున్నారు. ఈ తతంగం అంతా ఒక అధికారి, వి. ఆర్. ఏ. కనుసన్నల్లో జరుగుతుందని సమాచారం. ఈ అధికారులు సమయపాలన పాటించక పోవడం విశేషం. ఈ విషయం పై ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

# నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన మైతాపూర్ కనక దుర్గాదేవి ఆలయం

**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 22( రిపబ్లిక్ న్యూస్)**





జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో ఉత్తర తెలంగాణలో అత్యంత మహిమగల దేవాలయాల్లో ఒకటైన మైతాపూర్ శ్రీగిరి పర్వతంపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గాదేవి ఆలయం నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేకంగా ముస్తాబయింది, నేటి నుండి 11 రోజులపాటు అమ్మవారు ప్రతిరోజు ప్రత్యేక అలంకరణలతో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు, నేడు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో దర్శనం ఇవ్వనున్నారు అమ్మవారు, 23న గాయత్రీ దేవి, 24న అన్నపూర్ణాదేవి, 25న కాత్యాయనీ దేవి, 26న మహాలక్ష్మి దేవి, 27న లలిత త్రిపుర సుందరి దేవి, 28న మహా చండీ దేవి, 209న సరస్వతి దేవి, 30న దుర్గాదేవి, అక్టోబర్ 1 న మహిషాసుర మర్దిని దేవి, రెండున రాజా రాజేశ్వరి దేవి, అలంకరణలు భక్తులకు దర్శనం ఇయ్యనున్నారు ఉత్సవాల్లో భాగంగా నిత్య కుంకుమార్చన అభిషేకాలు చండీ హెూమం సరస్వతీ పూజ బోనాలు వంటి కార్యక్రమాలు జరగనున్నాయి భక్తులు అమ్మవారి సన్నిధిలో ముడుపులు కట్టి కోర్కెలు తీర్చుకుంటారని ఈ ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని దుర్గాదేవి కరుణాకటాక్షాలు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# పిఎం నరేంద్ర మోదీకి పాలాభిషేకం

## -400రకాల వస్తులు జీఎస్టీ తగ్గింపు పై హర్షం

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 22,( రిపబ్లిక్ న్యూస్):** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కమ్మ తోట రామకృష్ణ పరమహంస ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్లో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు, దేశాయ్ నెట్వర్క్ అదినేత మరియు ఆత్మ నిర్భార్ భారత్ ప్రోగ్రాము ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ గురురాజు దేశాయ్, బిజెపి జిల్ల కార్యదర్శి దయాసాగర్, బిజెపి పట్టణ సీనియర్ నాయకులు లలిత్ జైన్ లు మాట్లాడుతూ దేశంలో మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర



ప్రభుత్వం జీఎస్టీ తగ్గించిందని దీని ద్వారా సుమారుగా 400 రకాల వస్తువులు దీని ద్వారా జీఎస్టీ తగ్గిందని ఇచ్చారని దీనిపై హర్షం వ్యక్తం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో..

జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బిఎల్ నారాయణ, నందవరం మండల అధ్యక్షులు మఠం రాజశేఖర్ స్వామి, టౌన్ ప్రధాన కార్యదర్శి ఉప్పర చరణ్ అలాగే ఎమ్మినూరు మండల ప్రధాన కార్యదర్శి కురువ బడేసాబ్,19వ ఇన్చార్జ్ శిల్పి భాస్కర్, పట్టణ బిజెపి నాయకులు.. మాజీ సర్పంచ్, ఎల్ ఎల్ సి కాలువ చైర్మన్ రామన్న గౌడ్, గోనెగండ్ల మాజీ మండల అధ్యక్షులు సుధా నాయుడు, మాజీ ప్రధాన కార్యదర్శి ఓబులేష్ నాయుడు, ఎమ్మిగనూరు టౌన్ కార్యదర్శి పద్మావతి,

21 వార్డు మహిళా అధ్యక్షురాలు మాధవి లత లు, మాజీ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు శివ, డానియల్, మైనార్టీ నాయకులు సుభాను, అబ్దుల్,హలహర్వి బిజెపి నాయకులు భీమన్న, నాగలదిన్నె బిజెపి నాయకులు దస్తగిరి, సోషల్ మీడియా కన్వీనర్ దండు వీరేష్ , రజక సంఘం నాయకులు హనుమన్న, నాగరాజు మరియు నియోజకవర్గం బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ డిమాండ్

**అనంతపురం విద్యుత్, సెప్టెంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):** విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ డిమాండ్ చేశారు. విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అంతకుముందు సోమవారం ఉదయం 10:00 గంటలకు ఎస్ ఈ కార్యాలయం జే ఎన్ టి యూ నుండి కలెక్టర్ కార్యాలయంవరకు" శాంతియుత" ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ చైర్మన్ జిటి.శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్టు కార్మికులందరినీ విద్యుత్ సంస్థలలోకి విలీనం చేసుకొని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే దశలవారిగా క్రమబద్ధీకరించాలని వారు కోరారు.గత 20 సంవత్సరాలకు పైగా విద్యుత్ ఉద్యోగులుగా, కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్నప్పటికీ ఇతర సంస్థలలో ఇచ్చే పెన్షన్ విధానాన్ని తమకు కూడా కల్పించాలన్నారు. ఇవేవీ తమకు గొంతెమ్మ కోరికలు కావని ప్రభుత్వం న్యాయమైన డిమాండ్లుగా





జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల ధర్నా



పరిగణించాలన్నారు. జేవీఎం గ్రేట్ 2 లను విద్యుత్ సంస్థలో పూర్తిగా విలీనం చేసి విద్యుత్ ఉద్యోగులను కాంట్రాక్ట్ కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని,సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు కాంట్రాక్ట్ కార్మికులకు పూర్తి వైద్య ఖర్చులు చెల్లించాలని , జేఎల్ఎం జి ఆర్ 2 ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు



న్యాయం చేయాలని కోరారు. అలా జరగని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ చైర్మన్ జిటి.శ్రీనివాసులు, కన్వీనర్ డి ఆర్ హర్ష, వైస్ చైర్మన్లు కె. ఇబ్రహీం ఖలీల్, ఎమ్. శ్రీనివాసులు, జి. రాము, డి. జితేంద్ర, బి. నీలకంఠ, డి. సమీవుల్లా, ఎస్. జిలాన్ బాషా, విద్యుత్ కాంట్రాక్టు కార్మిక సంఘాల రాష్ట్ర ప్రతినిధులు పుట్లూరు నాగార్జున, కట్టా నాగరాజు, బాలకాశి, అమర్ విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు ఉన్నారు.

# నష్టపోయినరైతులకు ఎకరానికి 50వేల రూపాయలు ఇవ్వాలి

**ఓర్వకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 22, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** సోమవారంఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఖరీఫ్ లో అధిక వర్షాల వల్ల నష్టపోయిన పంటలన్నింటికీ ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ లిజిల్లా కలెక్టర సిరికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన గౌడ్ సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి రైతు సంఘం సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం జిల్లా కార్యదర్శి పంపన గౌడ్ లు మాట్లాడుతూ 2025 ఖరీఫ్ లో ముందుగానే వర్షాలు రావడం వలన రైతులు ఉల్లి టమోటా ప్రతి మిర్చి వరి కంది కొర్ర సజ్జ మొక్కజొన్న వేరుశనగ తదితర పంటలు వేసుకోవడం జరిగిందని పంట చేతికి వచ్చిన టైంలో మార్కెట్లో గిట్టుబాటు ధరలు లేక పంట పొలాల్లో రోడ్ల మీద ఉల్లి టమోటా ను వదిలివేయడం జరిగింది ఈ విధంగా జరగడం వలన



రైతులు పూర్తిగా తమ పంటను నష్టపోవలసి వచ్చింది అందువలన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 20 నుండి 21 వరకు కర్నూలు జిల్లాలో 15 మండలాల్లో పంటల పరిశీలన కార్యక్రమం చేపట్టాం కూటమి ప్రభుత్వం క్వింటానికి 1200 రూపాయలు ప్రకారం కొనుగోలు చేసిన రైతులకు లాభం లేకుండా పోయిందని హెక్టారకు50 వేల రూపాయలు ప్రకారం నష్టపరిహారం ఇస్తామని చెప్పడం జరిగింది, అయినా కూడా అది ఏమాత్రం సరిపోవడం లేదని పంటలకు పెట్టిన పెట్టుబడి ఖర్చు ఎకరాకు లక్ష రూపాయల వరకు అయ్యింది కాబట్టి ఎకరాకు 50 వేల రూపాయలు వరకు పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఖరీఫ్ లో వేసుకున్న పంటలు ప్రతి కంది ఆముదము సజ్జ కొర్ర రాగి మొక్కజొన్న తదితర పంటలకు కూడా నష్టపరిహారం ఎకరాకు 50 వేల రూపాయలు ప్రకారం ఇవ్వాలని చెప్పాము మార్కెట్లో పెట్టిన పెట్టుబడి ఖర్చులకు అనుగుణంగా గిట్టుబాటు ధరలు క్వింటానికి ఉల్లికి 3000 రూపాయలు టమోటా కేజీ 20 రూపాయలు మాదిరి పత్తి క్వింటానికి పదివేల రూపాయలు కంది పంటకు పదివేల రూపాయలు సజ్జ కొర్ర మొక్కజొన్న రాగి తదితర పంటలకు 4000 రూపాయలు వేరుశనగ పంట కు 9000 రూపాయలు గిట్టుబాటు ధరలు కల్పించేటట్లు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కి విన్నవించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ప్రజానాట్యమండలి నాగరాజు అన్వర్ రైతు సంఘం నాయకులు పెద్దటేకూరుపుల్లన్న దొడ్డిపాడు భాష ,రబియా ,మాధవి, కృష్ణనాయక్ రైతులుతదితరులు పాల్గొన్నారు

# కర్నూలు రైల్వే స్టేషన్ లో నాకా బంది నిర్వహించిన కర్నూలు పోలీసులు.

**ఎవరైనా నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.**

**డ్రగ్స్ గురించి సమాచారం తెలిస్తే ఈగల్ టీం టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి సమాచారం అందించాలి.**

**కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్.**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 22)** కర్నూలు డిస్పీ జె. బాబు ప్రసాద్ కర్నూలు రైల్వేస్టేషన్ లో మీడియాతో మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆకస్మిక తనిఖీలు, నాకా బంది నిర్వహించాలని కర్నూలు పోలీసులకు సోమవారం ఆదేశాలు జారీ చేశారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు ఈ తనిఖీలు కొనసాగుతున్నాయన్నారు. ఈరోజు కర్నూల్ రైల్వే స్టేషన్, కర్నూల్ ఆర్టీసీ బస్టాండ్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు.ఆంధ్ర ఒరిస్సా బార్డర్ నుండి డ్రగ్స్, మాదకద్రవ్యాలు అక్రమంగా రవాణా జరుగుతుందని సమాచారం రావడంతో ఈ తనిఖీలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయన్నారు. మాదక ద్రవ్యాల పై ఈగల్ టీం, కర్నూల్ పోలీసులు డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారన్నారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, డ్రగ్స్ గురించి సమాచారం తెలిస్తే ఈగల్ టీం టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి సమాచారం అందించాలన్నారు. దేవీ నవరాత్రులు ప్రారంభమైనందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా అందరూ ఆనందంగా





జరుపుకోవాలన్నారు.ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే ప్రజలు పోలీసుల కు సమాచారం అందించి సహకరించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.కొందరు వ్యక్తులు ప్రయాణికుల చాటున ఎటువంటి అనుమానం రాకుండా రైళ్ల లలో డ్రగ్స్ , గంజాయి వంటి అక్రమ రవాణా పాల్పడుతుంటారన్నారు.కర్నూల్ పోలీసులు, జి ఆర్ పి పోలీసులు , డాగ్ స్క్వా డ్ , బాంబ్ స్క్వాడ్ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులతో తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.

అనంతరం కర్నూల్ నుండి నంద్యాల కు వెళ్తున్న రైలులో (77209) తనిఖీలు నిర్వహించారు.రైల్వే స్టేషన్ లోని పార్సిల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. పార్సిల్ కార్యాలయంలో పార్సిల్స్ అనుమానాస్పదంగా ఉన్నా , నెలల తరబడి ఎక్కువ రోజులు పార్సిల్స్ డెలివరీ కాకుండా ఉన్నట్లయితే అటువంటి సమాచారాన్ని కర్నూలు పోలీసులకు అందించాలని రైల్వే పార్సిల్ కార్యాలయం సిబ్బందికి కర్నూలు డిఎస్పి



తెలియజేశారు.ఈ తనిఖీలలో కర్నూల్ డిఎస్పి తో పాటు కర్నూల్ టూ టౌన్ సీఐ నాగరాజారావు, కర్నూలు నాల్గవ పట్టణ సిఐ విక్రమసింహా, కర్నూలు టు టౌన్ ఎస్సై సతీష్ కుమార్ యాదవ్, కర్నూలు నాల్గవ పట్టణ ఎస్సై రామ మునయ్య, స్పెషల్ పార్టీ పోలీసులు, డాగ్ స్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీం, జిఆర్ పి పోలీసులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు రక్షణ ఎక్కడ ??

### - జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 22, (రిపబ్లిక్ న్యూస్)** ప్రైవేటు పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న ఎమ్మిగనూరు ఎంఈఓ – 1 ఆంజనేయులును సస్పెండ్ చేయాలి విద్యాశాఖ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఎమ్మిగనూరు లోని ప్రైవేట్ పాఠశాలలను సీజ్ చేయాలి.రాఖీభు లాంటి విద్యార్థుల ప్రాణాలు జిల్లా కలెక్టర్ గారే కాపాడాలి .గత పది 15 సంవత్సరాలుగా రేకుల షెడ్లలో ప్రైవేట్ పాఠశాలలు నడుపుకుంటూ విద్యార్థుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తూ



విద్యార్థులకు కనీసం బిల్డింగ్ కూడా లేకుండా అదే రేకుల షెడ్లలో నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి .కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి కి ఫిర్యాదు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జెఏసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలకు వెంటనే విడుదల చేయాలి

### -రావూస్ డిగ్రీ కళాశాల బంద్..

### -రియంబర్స్మెంట్ చెల్లించకపోతే కళాశాల నడపడం కష్టం

### - సిఈఓ తిరుమలరెడ్డి.

ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 22,( రిపబ్లిక్ న్యూస్): రాష్ట్రంలోని వివిధ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలకు రావలసిన ఫీజు రివర్స్మెంట్ నిధులు తక్షణమే విడుదల చేయాలని ఫీజు రియంబర్స్మెంట్ కు నిరసనగా ఎమ్మిగనూరు లోని రావూస్ డిగ్రీ కళాశాల బంద్ ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్





పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు డిగ్రీ కళాశాలలు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలకు నిరసనగా స్వచ్ఛందంగా సోమవారం బంద్ ప్రకటించారు. ఈ బంద్ నిర్వహణలో పాల్గొన్న రావూస్ డిగ్రీ కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి మాట్లాడుతూ గత 16 నెలలుగా ఆరు విడతల ఫీజు రియంబర్స్మెంట్ నిధులు, ప్రస్తుతం ఏడో విడత నిధులు కూడా రావలసి వుందని సుమారు 6,400 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయి నిధులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు ప్రభుత్వం ఇవ్వకపోతే కళాశాల నడపడం కష్టమని తెలిపారు.ఈ బకాయిల మూలంగా అనేక ఆర్థిక సంక్షోభాలకు గురి అవుతున్నామని స్పష్టం చేశారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించి రాష్ట్రంలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ బంద్ కు కళాశాల విద్యార్థులు మరియు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.ఈ బంద్ నిర్వహణలో రావూస్ డిగ్రీ కళాశాల కళాశాల ప్రిన్సిపల్ ఇర్ఫాన్, సీనియర్ అద్యాపకులు వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, వీరేష్, విజయరాజ్, సంపత్, శృతి ప్రియా, జ్యోతి, సురేఖ,హరిణి,రాణి ధనుంజయ, గోవిందు లతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కర్నూలు లో హైకోర్టు ఏర్పాటు చేయాలి

### లాయర్ల దీక్ష కు ఎమ్మార్పీఎస్ సంఘీభావం

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 22, (రిపబ్లిక్ న్యూస్)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్వపు రాజధాని కర్నూలు లో హైకోర్టు ఏర్పాటు చేయలన్న డిమాండ్ తో న్యాయవాదుల నిరవధిక నిరాహార దీక్ష కు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మిగనూరు , మంత్రాలయం నియోజకవర్గ కమిటీ



నాయకులు సంఘీబావం తెలిపి న్యాయవాదులకు మద్దతు తెలిపారు .కర్నూలు నగరం శ్రీ కృష్ణ దేవరాయల కూడలి నందు ఆంధ్రప్రదేశ్ శాశ్వత హైకోర్టు ను కర్నూలు లో ఏర్పాటు చేయాలన్న డిమాండ్ తో హైకోర్టు సాధన సమితి పేరుతో కర్నూలు జిల్లా న్యాయవాదులు చేస్తున్న దీక్షకు కు మద్దతు పలికారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాడు హైదరాబాదులో హైకోర్టు ఉండటం విభజిత ఆంధ్రప్రదేశ్ లో ఇప్పుడు అమరావతి లో తాత్కాలిక హైకోర్టు ఉండటం వలన 1937 నాటి శ్రీభాగ్ ఒప్పందానికి విరుద్ధంగా ఇతర సుదూర ప్రాంతాల్లో హైకోర్టు ఉండటం వలన కర్నూలు జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని , దాని ప్రతి ఫలంగా నాటి పాలకులు చేసిన అన్యాయమే నేటి పాలకులు కూడా చేయడం వలన రాయలసీమ ప్రాంత ప్రజానికాన్ని అవమానించడమే అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో హైకోర్టు సాధన సమితి న్యాయవాదులు ఆర్ నరసింహులు , కె నాగరాజు , వి కృష్ణ మూర్తి , రాజేంద్రప్రసాద్ ఎమ్మిగనూరు , మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నాయకులు గిడ్డయ్య మాదిగ , ముగతి ప్రతాప్ కుమార్ మాదిగ , పందికోన ఈరన్న , పూలచింత పెద్దయ్య మాదిగ , నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ కన్వీనర్ కొట్టాల దేవన్న మాదిగ , కో కన్వీనర్ జయన్న మాదిగ , నందవరం మండలం ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇబ్రహీం పురం రాజు మాదిగ , మండల ఉపాధ్యక్షులు జి అజయ్ మాదిగ , ఉపాధ్యక్షులు బనవాసి ప్రేమ్ రాజు మాదిగ , పెసలదిన్నె శ్యామ్ సుందర్ , కందనాతి శేఖర్ , సాతనూర్ యెహోను తదితరులు పాల్గొన్నారు .

# శివన్న నగర్ లో మౌలిక వసతులు కల్పించాలి



**ఎమ్మిగనూరు : సెప్టెంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలో శివన్న నగర్ ఎల్ లైన్ వీధి నందు మౌలిక సమస్యలు లేక పాములు బెడదతో ప్రాణాలు బిక్కుబిక్కుమంటున్న పట్టించుకోని పాలకులు ఈ ప్రాంతంలో రోడ్లు డ్రైనేజీలు విద్యుత్ సౌకర్యం తాగునీరు సమస్య అండర్ గ్రౌండ్ సమస్య తీవ్రంగా ఉన్నదని ఏపీ చేనేత కార్మిక సంఘం తాలూకా కార్యదర్శి బి కాలప్ప పట్టణ నాయకులు కే కృష్ణ సి ఐ టి యు మండల కార్యదర్శి బి రాముడు ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ కి సమస్యల వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ ఆగస్టు 7న చేనేత జాతీయ దినోత్సవం ఎంతో ఆర్భాటంగా జరిపిన పాలకులు క్షేత్రస్థాయిలో చేనేత కార్మికుల సమస్యలను అధికారులు పట్టించుకోవడంలేదని ఈ ప్రాంతంలో ఉన్న కార్మికులకు మౌలిక సమస్యలు పరిష్కరించడం లేదని తెలిపారు సెప్టెంబర్ కౌన్సిల్ నందు ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయించాలని కమిషనర్ ని కోరారు వర్షాకాలం చేనేత కార్మికుల గృహాల్లోకి మగ్గం లోకి వర్షం నీరు వస్తున్నందున ఉపాధి లేకుండా పస్తులు ఉంటున్నామని ఆవేదన వ్యక్తపరిచారు ఈ ప్రాంతంలో కనీసం విద్యుత్ సౌకర్యం లేక అంధకారంలో జీవనం కొనసాగిస్తున్నామని ఆవేదన వ్యక్తపరిచారు గౌరవనీయులైన ఎమ్మెల్యే గారు కమిషనర్ గారు మా వీధులను సందర్శించి మేము ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు నాగరాజు ఎల్లప్ప జయమ్మ జయలక్ష్మి కామాక్షి పరిమళ లక్ష్మన్న శీను తదితరులు పాల్గొన్నారు

## దసరా మహోత్సవాల తొలి రోజు అమ్మవారిని దర్శించిన కలెక్టర్, పోలీస్ కమిషనర్





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సెప్టెంబర్22 (రిపబ్లిక్ న్యూస్)** శ్రీ విశ్వావసు నామ సంవత్సర దసరా మహోత్సవాలు తొలి రోజు (ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి, సోమవారం) శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకృత రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని, వేద పండితుల ఆశీర్వచనం పొందారు. అనంతరం పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు కూడా అమ్మవారి దర్శనం చేసుకున్నారు.ు

## దాసాంజనేయ ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ సిద్ధం




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సెప్టెంబర్22 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడ మాచవరం దాసాంజనేయ స్వామి వారి దేవస్థానంలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు, జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొని నూతన సభ్యులకు శాలువాలు కప్పి ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా %మీూా% బొండా ఉమ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కొత్త కమిటీ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. నామినేటెడ్ పోస్టుల్లో %చీణూా% మిత్రపక్షాలకు తగిన ప్రాధాన్యం ఇస్తూ అనేక పదవులుకేటాయించామన్నారు.దాసాంజనేయ స్వామిదేవస్థానం అభివృద్ధికి గతంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని, ఇకపై మరింత విస్తృతంగా అభివృద్ధి కొనసాగుతుందని తెలిపారు. జనసేన నాయకుడు సామినేని ఉదయభాను మాట్లాడుతూ మాచవరం దాసాంజనేయ స్వామి ఆలయం విజయవాడతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా భక్తుల విశ్వాస కేంద్రంగా నిలుస్తోందని, కొత్త కమిటీ నియామకాలు ఆలయ అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త బొలిశెట్టి వంశీకృష్ణ, డివిజన్ ఇంచార్జ్ వల్లభనేని సతీష్, డివిజన్ అధ్యక్షుడు తోట పాండు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం



**గుత్తి సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవం సందర్భంగా జరుగు సేవాపక్షోత్సవాల్లో భాగంగా గుత్తి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు ఆరోగ్య శిబిరము మరియు స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమము గుత్తి పట్టణ అధ్యక్షులు బీసీ వెంకప్ప ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు టీ తిమ్మారెడ్డి మరియు జిల్లా కార్యదర్శిలు బలకా నారాయణ రెడ్డి మరియు కవితా శర్మగారు స్టేట్ కౌన్సిల్ మెంబర్ డివి రంగరాజు చేనేత సెల్ కన్వీనర్ కే మనోహర్ మైనార్టీ నాయకులు వలిబాషా యువమోర్చా నాయకులు మనోజ్ గారు ప్రేమ్ మహిళా మోర్చా నాయకురాలు కందుల హేమలత మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి రొయ్యల నారాయణ కిసాన్ మార్చ నాయకులు రంగస్వామి రెడ్డి మరియు గుత్తి భారతీయ జనతా పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నూరుల్ హసన్ భాషా తదితర నాయకులు కార్యకర్తలు నరేంద్ర మోడీ అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

### ఏపీఐఐసీ లో భూములు కోల్పోయిన రైతులకు

## సాగుదారులకు నష్టపరిహారం చెల్లించాలి



**ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 22, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం,ఏపీఐఐసీలో భూములు కోల్పోయిన మీది వేముల ఇతర గ్రామాల రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఏపీ రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రైతు సంఘం మండల నాయకులు ఎస్ మధుసూదన్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న పాల్గొని మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మండలం పరిశ్రమల హబ్ గా మారడంతో ప్రభుత్వం వారు ఏపీఐఐసీ పేరుతో పదివేల ఎకరాలకు పైగా భూములను సేకరించారని ఆభూములు కోల్పోయిన రైతులు కాళ్లు అరిగే విధంగా రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినా ఏమాత్రం స్పందించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఏపీఐఐసీలో భూములు కోల్పోయిన రైతులకు గత ప్రభుత్వంలో అతి తక్కువ నష్టపరిహారం చెల్లించి భూములను ఏపీఐఐసి పేరుపై నమోదు చేశారని ఆ సందర్భంగా అనేక మంది రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదని కొంతమంది రైతులకు భూములు ఒకరకంగా ఉంటే నష్టపరిహారం మాత్రం తక్కువ భూమికి వచ్చిందని అనేకమంది ఆ భూములలో వ్యవసాయ కార్మికులు సాగుచేస్తూ జీవనం పొందుతున్నారని అలాంటి రైతులకు ఎటువంటి నష్టపరిహారం చెల్లించకుండా భూములను ఏపీఐఐసీ పేరుతో బదలాయించారని ఇది అత్యంత దారుణమని విమర్శించారు ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి రైతుల భూములను పరిశీలించి ఎవరెవరికి ఎంత భూములు ఉన్నాయో గుర్తించి భూములు కోల్పోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని లేనిపక్షంలో రైతుల పేర్లతో ఆన్లైన్లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు,అనంతరం తాసిల్దార్ విద్యాసాగర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, తాసిల్దారు సానుకూలంగా స్పందించి మేము ఎంక్వయిరీ చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి రామకృష్ణ బాధిత రైతులు మీది వేముల గ్రామస్తులు మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు

# దసరా ఉత్సవాల తొలి రోజు

### - నేతల దర్శనాలతో విజయవాడ ఆధ్యాత్మిక వాతావరణం





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సెప్టెంబర్22 (రిపబ్లిక్ న్యూస్)**
దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం బాలా త్రిపురసుందరి అమ్మవారి అలంకార దర్శనంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మ వారి దర్శనానికి రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే సుజనా చౌదరి అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా 4 వేల మందికి పైగా పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేపట్టగా, అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తున్నాయని అధికారులు తెలిపారు.




## కాబోయే నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్



**గుత్తి సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణం టీడీపీ నాయకుడు హెచ్ఎం రసూల్ తనయుడు వాసిం గుత్తి పట్టణం హెచ్ఎం రసూల్ ఇంటికి వచ్చి కాబోయే వధూవరులకు ముందస్తు గా వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఈ కార్యక్రమం లో హెచ్ఎం అరీఫ్ మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కల చెరువు ప్రతాప్, పట్టణ అధ్యక్షులు ఎం కె చౌదరి, హాస్పిటల్ కమిటీ సభ్యులు చికెన్ శీనా, మరియు రమేష్, 12 వ రామకృష్ణ మోడల్ స్కూల్ చైర్మన్, పవన్ కుమార్ యాదవ్, స్టోర్ డీలర్ జాఫర్, ముస్తఫ కె.బి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## ఉప్పాలపాడు గ్రామనికి రెగ్యులర్ విఆర్వో ని నియామించాలి



**ఓర్వకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 22, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం,స్థానిక ఒరకల్లు మండల కేంద్రంలోని ఉప్పలపాడు గ్రామంలో రెగ్యులర్ విఆర్వో లేక ఉప్పలపాడు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ప్రజా సంఘాల నాయకులు ఎమ్మార్వో విద్యాసాగర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి రమేష్, ఆల్ ఇండియా యూత్ లీడర్ రాష్ట్ర కార్యదర్శి రాయసీమ రవీంద్రనాథ్, ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయ్యన్నలు మాట్లాడుతూ మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో రెగ్యులర్ విఆర్వో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే కులదీవికరణ పత్రాలు, ఫ్యామిలీ మెంబర్ పత్రాలు, భూ సమస్యలపై విఆర్వోలు సంప్రదించాలి అంటే ఎవరిని కలవాలో తెలియక ఉప్పలపాడు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రస్తుతం ఉన్న వీఆర్వో గ్రామ ప్రజలకు అందుబాటులో లేక పోవడంవల్ల గ్రామ ప్రజలు ఏదైనా భూ సమస్యల కోసం గ్రామ సచివాలయం మండల తహసిల్దార్ ఆఫీస్ దగ్గర కలవడానికి వచ్చిన చరవాణి ద్వారా వీఆర్వో గారితో సంప్రదింపులు జరిపిన గ్రామ ప్రజలకు అందుబాటులో లేకపోవడం వల్ల ఉప్పలపాడు గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందుకు గురవుతున్నారు, అందువల్ల ఉప్పలపాడు గ్రామంలో భూ సమస్యలపై ఎలాంటి సమస్యలు లేకుండా రెగ్యులర్ విఆర్వో నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై తక్షణమే స్పందించిన మండల తాసిల్దార్ విద్యా సాగర్ ఉప్పలపాడు గ్రామ ప్రజలకు తక్షణమే భూ సమస్యలపై పరిష్కరించే దిశగా రెగ్యులర్ వీఆర్వో నియమిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాదు, పకీరయ్య, వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంమహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి



**ఓర్వకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 22,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం ఓర్వకల్లు మండల కేంద్రంలో ప్రజా సంఘాల కార్యాలయంలో మహిళా సంఘం జనరల్ బాడీ సమావేశం మహిళా సంఘం సీనియర్ నాయకురాలు టి నాగమ్మ అధ్యక్షతన జరిగింది, ఈ కార్యక్రమానికి ఏపీ మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అలివేలమ్మ పాల్గొని మాట్లాడుతూ మహిళలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమృత్యాలు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు 18 సంవత్సరాల నుండి ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిపోయినా ఇంతవరకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కాలేదని విమర్శించారు, ఇప్పటికైనా మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు మహిళల పైన అనేక ప్రాంతాలను ఏదో ఒకచోట అత్యాచారాలు అవమానాలు వివచిత కొనసాగుతూనే ఉన్నాయని వాటిని ప్రభుత్వం కట్టాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో సగభాగంగా ఉన్న మహిళను ఐక్యపరిచి పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా బి పద్మావతి జి లలితమ్మ సహాయ కార్యదర్శులుగా జి తిమ్మక్క బి రమాదేవి ఉపాధ్యక్షులుగా ఎస్ లక్ష్మి కమిటీ సభ్యులుగా షహరబి గోవిందమ్మ సుబ్బమ్మ రాధమ్మ పద్మావతమ్మ లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో గిడ్డమ్మ శోక్రాభి సుబ్బమ్మ రోకాభి వివిధ గ్రామాల మహిళలు పాల్గొన్నారు

## చెరువుకు నీళ్లు వచ్చేవిధంగా కాలువ తీయాలి చెరువులోకి నీళ్లు రావాలి



**ఓర్వకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 22, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం ఓర్వకల్లు మండలం,బ్రాహ్మణపల్లి గ్రామంలో రిలయన్స్ కంపెనీ వారు మా గ్రామానికి సంబంధించిన చిన్న మద్దన్న కుంటకు వాటర్ రాకుండా రిలయన్స్ కంపెనీ వారు దాదాపు ఒక కిలోమీటర్ మేరా 100 మీటర్లు వెడల్పు గల కట్టను వేయడం జరిగింది అందువల్ల మా గ్రామానికి సంబంధించిన చెరువుకు నీరు రాదు కనుక సోమవారం నాడు కర్నూలుజిల్లా కలెక్టర్ ని కలిసి మా గ్రామానికి సంబంధించిన చెరువుకు నీళ్లు వచ్చే విధంగా కాలువ లు వేసి నీరు మా చెరువుకు వచ్చే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ని కోరడం జరిగింది, జిల్లాకలెక్టర్ సానుకూలంగా స్పందించి నారు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ని %RWS SC% ని పిలిచి చెరువుకు నీరు వచ్చే విధంగా చేయాలని అదేవిధంగా రిలయన్స్ కంపెనీ నుంచి ఎటువంటి బ్యాడ్ పొల్యూషన్ రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీదని చెప్పడం జరిగింది అదేవిధంగా మా గ్రామ అందరు నాయకులకు మరియు గ్రామ ప్రజలకు గొర్రె కాపలాదారులకు అందరికీ అవసరం కాబట్టి దయచేసి మన గ్రామ చెరువుకు నీరు వచ్చే విధంగా అందరూ సహకరించాలని కోరుతున్నాను ధన్యవాదాలు తెలిపారు

## రైతుల కోసం డొంక రోడ్లను అభివృద్ధి చేయాలి

### - ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట సెప్టెంబర్22 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట నియోజకవర్గ రైతులు ప్రతిరోజూ ఉపయోగించే డొంక రోడ్లను తక్షణమే మరమ్మత్తు చేసి అభివృద్ధి చేయాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) డిమాండ్ చేశారు. గతంలో కేటాయించిన నిధులు మళ్లించబడటంతో పనులు జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## మార్క్‌ఫెడ్ ద్వారా పెసలు కొనుగోలు చేయాలి

### - అసెంబ్లీలో సౌమ్య డిమాండ్



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెప్టెంబర్22 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ నియోజకవర్గ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రస్తావించారు. నియోజకవర్గంలోని కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో విస్తారంగా పెసర సాగు జరిగినప్పటికీ, బహిరంగ మార్కెట్‌లో క్వింటా ధర రూ.6,000 మాత్రమే ఉండటంతో రైతులకు గిట్టుబాటు కావడంలేదని ఆమె తెలిపారు. ప్రస్తుతం రైతుల వద్ద సుమారు 3,000 టన్నుల నిల్వ ఉండటంతో, మార్క్‌ఫెడ్ ద్వారా తక్షణమే పెసలు కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## నందిగామ శరన్నవరాత్రి మొదటిరోజు పూజలో పాల్గొన్న చైర్‌పర్సన్



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెప్టెంబర్22 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలోని తొమ్మిదవ వార్డులో శివ నాగేంద్ర స్వామి దేవాలయంలో, అన్నం బుచ్చిబాబు ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రుల మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి పూజ ఘనంగా నిర్వహించబడింది. మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి ఈ కార్యక్రమంలో పాల్గొని మహోత్సవానికి శుభారంభం చేశారు. అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.

## టైలర్లకు సహాయం కోరుతూ చందర్లపాడు సిఐటియు ధర్నా




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెప్టెంబర్22 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా టైలరింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) చందర్లపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, టైలర్స్‌కి ఆర్థిక సహాయం, సంక్షేమబోర్డు ఏర్పాటు, కుట్టు మెషీన్ల కోసం లోన్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి అర్జీ సమర్పించబడింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్, మండల కన్వీనర్ ఈదర కమల, అధ్యక్షులు షేక్ కరీం, కార్యదర్శి సాధనాల రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



## ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానటింగ్ కమిటీ ప్రతి నెల జరపాలి



**చౌడేపల్లి ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్ )సెప్టెంబర్ 22** ఈరోజు ప్రజా గ్రీవెన్స్ ద్వారా చౌడేపల్లి తాసిల్దార్ వారికి ఎస్సీ ఎస్టీ కులాలు విజిలెన్స్ మరియు మానెటింగ్ కమిటీ సమావేశం రైట్స్ డే జరిపించుటకు ఎస్సీ ఎస్టీ కులాల సంఘాలు మరియు సీనియర్ సోషల్ సర్వీస్ చేసిన వారిని గుర్తించుటకు పత్రిక ప్రకటన మరియు ప్రతి గ్రామ సచివాలయం ఎండిఓ ఆఫీస్ ఎమ్మార్వో ఆఫీస్ పియామకానికి దరఖాస్తు చేసుకొనుటకు నోటీసు ద్వారా తెలియజేసి సభ్యులను ఎన్నుకొని సభ నిర్వహించాలని తాసిల్దార్ కు ఆడ్ చేసే సమర్పించారు ఈ కార్యక్రమంలో బహుజన సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులు జి కృష్ణమూర్తి శేఖర్ బాబు శెట్టిపేట శంకరప్ప బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ వసంతపల్లి సురేష్ చెక్కల శ్రీరాములు గంగాధర బ్యాంక్ రెడ్డప్ప పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ సాయి వైభవ్ ఫ్యాషన్ ప్రారంభం

**మహిళలు స్వసక్తిగా ఎదిగి ఆర్థికంగా రాణించాలి**

**మాజీ జిల్లా చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి**







**తాండూరు సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)** మహిళలు ముఖ్యంగా స్వసక్తిగా ఎదిగి ఆర్థికంగా రాణించాలని మాజీ వికారాబాద్ జిల్లా చైర్ పర్సన్ సునీత మహేంద ర్ రెడ్డి అన్నారు . సోమవారం తాండూర్ పట్టణంలోని గాంధీ చౌక్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి వైభవ్ ఫ్యాషన్ వన్ గ్రామ్ గోల్డ్ షో రోమ్ ను మాజీ జిల్లా చైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై తాండూరు మాజీ మున్సిపల్ మాజీ చైర్మన్ కోట్రీక విజయలక్ష్మి, స్వప్న పరిమల్, యూట్యూబ్ యాంకర్స్ హిమాజా ప్రియా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా చైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు స్వశక్తిగా ఎదిగి ఆర్థికంగా బలపడాలని అన్నారు. ఆర్థికంగా ఎదిగినప్పుడు కుటుంబంలో సమాజంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా కూడా ముందుకు సాగుతారు అన్నారు. అలాగే నేటి సమయంలో బంగారం ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజలు అందరు కూడా వన్ గ్రామ్ జూలరి వైపు మగ్గు చూపుతున్నారని అన్నారు ఇలాంటి షో రూమ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని సాయి వైభవ్ నిర్వాహకులైన రాధిక, స్వరూప, హరిత, దివ్యను అభినందించారు. మరోవైపు నిర్వాహకులు మాట్లాడుతూ మహిళలకు అన్ని రకాల ఆర్నమెంట్లో, జర్మనీ జువెలర్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరణం పురుషోత్తం, గడ్డల పరిమళ రవీందర్,వ్యాపారస్తులు బ్రహ్మాచారి, నరేష్, ఫ్యాషన్ సాయి వైభవ్ ప్యాషన్ సిబ్బంది. వ్యాపారస్తుల ఉన్నారు

## అశోక్ బాటియా జన్మదిన సందర్భంగా పండ్ల పంపిణీ



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)** 'ఇంటర్ నేషనల్ మార్కెటింగ్ కార్పొరేషన్ చైర్మన్ అశోక్ బాటియా జన్మదిన సందర్భంగా సోమవారం యూనివర్సల్ గ్రూప్ కోరుట్ల వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల యూనివర్సల్ గ్రూప్ చైర్మన్ జగన్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే తమ కార్పొరేషన్ ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.రాజేందర్. ఆల్లె ఆనంద్, సత్యనారాయణ, కరుణాకర్, రమేష్, అక్షయ, సుజిత్ లు పాల్గొన్నారు.

## వందల సంవత్సరాలు క్రితం నిర్మించిన చెరువుల ఆనకట్ట ను తొలగించి నా పట్టించుకోని అధికారులు



**శాంతిపురం సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**చిత్తూరు జిల్లా. శాంతి పురం మండలము లోని పెద్ద చెరువులలో ఒకటైన రాళ్ళ బూదుగూరు చెరువుకు. సోలిశెట్టిపల్లి మరువ వంక నుండి చాకలి కుంటకు. అక్కడి నుండి రాళ్ళ బూదుగూరు చెరువుకు వర్షపు నీరు రావల్సిఉండగా. అక్రమ క్వారీ వ్యాపారస్థులు వారి స్వలాభం కోసం అక్రమంగా చాకలి కుంటకు చెందిన. వందల సంవత్సరాల క్రితం నిర్మించి ఉన్న కట్టను జె.సి.బి లతో తొలగించి అక్రమంగా రోడ్ వేసుకొని ఉన్నారు.సంబంధిత భూములు గల రైతులు గత సుమారు 15 రోజులుగా అధికారులకు విన్నవించినా ఫలితం లేక పోయింది. అక్రమ క్వారీ వారు అక్కడ ఉన్న పెద్ద పెద్ద రాతి బ్లాకులు తరలిస్తున్న పట్టించు కోలేక పోయిఉన్నారు. వర్షాలు పడితే ఆ నీరు మొత్తం చెరువు లోనికి వెళ్లకుండా వృధాగా రైతుల భూమల లోనికి వెళ్ళుతుందని అక్కడి రైతులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా సమగ్ర పరిశీలన చేసి నష్టపోతున్న రైతులుకు న్యాయం చేయాలని కోరుచున్నారు

## కుప్పం బిపలమనేరు జాతీయ రహదారీ లో బైకును ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

**శాంతిపురం సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**



కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం కడపల్లి వద్ద కుప్పం బిపలమనేరు జాతీయ రహదారినందు బైకు నీ ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు. ప్రమాదంలో బైక్ పై వెళుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి స్థానికంగా ఉన్న వారు చూసి 108 అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం కుప్పం పి ఈ ఎస్ హాస్పిటల్ కు తరలించారు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి సంబంధించిన వివరాలు తెలిసింది రాళ్ళబుదుగురు పోలీసు వారు దర్యాప్తు చేస్తున్నారు

## గాండ్ల పల్లెలో పత్రికా ప్రకటనకు స్పందించిన పంచాయతీ కార్యదర్శి

**- దారికి అడ్డంగా ఉన్న తడికి (కల్ల)నుతీయడానికి 03 రోజులు గడువు తీసుకున్న వెంకటరమణ**



**చౌడేపల్లి ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ )సెప్టెంబర్ 22** గాండ్ల పల్లెలో విలేఖరి ఇంటికి వెళ్లే దారిలో దారికి అడ్డంగా తడికి (కల్ల) వాలిపోయింది దారిలోనే నీళ్లు పడుతున్నారు మురికి నీరు దారిలోనే వదిలేస్తున్నారు అని పత్రికా ప్రకటన19.09 2025 శుక్రవారం రోజున ఇవ్వగా వె ను వెంటనే పంచాయతీ కార్యదర్శి స్పందించి 20.09..2025 శనివారం రోజున ఉదయం గాండ్ల పల్లెలో దారి సమస్య ఉన్న చోటికి వచ్చి అతనికి బుద్ధి మాటలు చెప్పుతుండగా వెంకటరమణ అలియాస్ (బాల) ఆవేశంతో ఊగి చెలరేగి పోయి విలేకరి అయిన నాగరాజ పైకి ఘర్షణకు దిగినువ్వు ఏ దారిలో వస్తావో రారా నీ అంతు చూస్తాను అన్నీ నీకు సమస్యలు ఉండే పనులే చేస్తాను నిన్ను మానసికంగా కృంగదీసి మనో వేదనతోనే వేధించి చంపేస్తాను అని తిట్టాడు నా పైన కేసు పెట్టుకో పోరానాపైనే వార్త రాస్తావా అని నన్ను అసభ్య పదజాలంతో తిట్టాడు అతను మా భార్యపై కి కూడా దూసుకెళ్లి మా ఇంటి దగ్గర కాకరకాయలు కరివేపాకు దొంగలించి నావు అని అతని భార్య నాగరత్నమ్మ కూడా బండ బూతులు తిట్టి దేవుడి దగ్గర ప్రమాణం చేయాలని చెప్పారు అనవసరంగా పదిమందిలో మా మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడినారు మేము ఈ సమాజంలో ఎంతో గౌరవ మర్యాదలుతో జీవిస్తున్నాము మమ్మల్ని కనపడిన చోట అంతా చాటవ లు(సొ ట్టు పెట్టి) సూటి పోటీ మాటలతోఅసభ్య పదజాలంతో తిడుతున్నారు దారిలో అడ్డంగా ఉన్న తడికి ( క ల్ల)ను తీసేస్తానని పంచాయతీ కార్యదర్శి కి చెప్పి 03 రోజులు గడువు తీసుకున్నాడు మాకు దారిలో వెళ్లడానికి రాకపపోకలు చేసుకోవడానిక చాలాఅసౌకర్యంగా ఉన్న కల్ల ను తీస్తారా లేదా మాకు ప్రమాదం జరిగి ప్రాణాల మీదకు వస్తేనే స్పందిస్తారేమో వేచి చూద్దాం

## ఆదివాసి తోటి సంక్షేమ సంఘం ఎన్నికలు



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో సోమవారం ఆదివాసి తోటి సంక్షేమ సంఘం ఎన్నికలు జరిగాయి. ముఖ్య అతిథులుగా ఆదివాసి తోటి సంఘం అదిలాబాద్ జిల్లా నాయకులు నైతం కిషన్, సెద్మకి ప్రవీణ్, జగిత్యాల జిల్లా తోటి సమాజం ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆదివాసి తోటి సంఘం జగిత్యాల జిల్లా కో కన్వీనర్ కురుసెంగ వేణు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ నెంబర్ ఎస్టి ఎస్సి అట్రాసిటీ కమిటీ సభ్యులు ముఖ్య అతిథిగా హాజరై సభాధ్యక్షులుగా నిలిచి అన్ని జాతులతో సమానంగా ఆదివాసి తోటి జాతి ముందుకు సాగాలని, సమాజంలో పివిటిజి నిధులను సద్వినియోగంగా వినియోగించుకోవాలని అన్నారు. జగిత్యాల జిల్లా జై గంటల మోగించిన ఘనత ఈ గడ్డ పైన పుట్టిన బిడ్డలదని, ఆదివాసి తోటి జాతిలో అత్యధిక సమావేశాలు ఇక్కడే నిర్వహించారని, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు రప్పించిన ఘనత వీరిదేనని అన్నారు. జిల్లాల 16 ఏకోపాధ్యాయ పాఠశాలలు నిర్వహించిన ఘనత వీరిదేనని, సోయం బాపూరావు ఎమ్మెల్యేగా గెలిచిన తొలిసారి పిలిపించిన సభ నిర్వహించిన ఘనత కూడా రాయికల్ దేనని ఈరోజు రామజోగులోళ్లపై ప్రత్యక్ష పరీక్ష పోరాటాలు సాగించిన ఘనత కూడా రాయికల్ మండల ముద్దుబిడ్డగా కురుసంగ వేణు గారిదేనని అన్నారు. ఉద్యమ స్ఫూర్తిని కీర్తిగా గడిచి సమాజంలో రాణించాలంటే సంఘాలుగా ఎదగాలని, మన ఆచార సాంప్రదాయాలు కచ్చితంగా అవలంబించాలని, ఇంటిపేరు సరిదిద్దుకోవాలని ప్రభుత్వ పరమైన సమస్య పూరితమైన సర్వే సమర్పించి మన హక్కులు సాధించాలని, ఈ జిల్లా నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి మనకు ఉండడం మహా అదృష్టమని అన్నారు. సంఘం మనకు ఏది చేయలేదు అనడం కంటే మనము కూడా సంఘంకు ఏం చేశామని ఆలోచించాలని, ఈరోజు జగిత్యాల జిల్లాలో చదువుకున్న యువతే జిల్లా బాడిగా ఉండాలని పిలుపునివ్వడం జరిగింది. ఒక నాయకుడి కష్టాలు నష్టాలు ఏ విధంగా ఉంటాయో వివరించారు. ఇట్టి కార్యక్రమానికి మరో అతిథిగా సోయం విక్రమ్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా సుగుణక్క కోఆర్డినేటర్ తో పాటు పెద్దపెల్లి జిల్లా నాయకులు ఆత్రం పురుషోత్తం, సోయం సారయ్య, కురుసెంగ దామోదర్ తదితరులు పాల్గొని జగిత్యాల జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఇందులో జిల్లా అధ్యక్షులుగా కురుసెంగ ప్రసన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కురుసెంగ రత్న కుమార్, గౌరవ ఉపాధ్యక్షులుగా ఆత్రం దైవకుమార్,వర్కింగ్ సెక్రటరీగా ఆత్రం సత్యనారాయణ, వర్కింగ్ ప్రాసిడెంట్ ఆత్రం శేఖర్, కోశాధికారిగా సేద్మకి కిషన్,

సహాయ కార్యదర్శిగా సోయం సుదర్శన్ ప్రచార కార్యదర్శిగా ఆత్రం భీమరాజు అలియాస్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా గుర్తించాలి

- బాపూజీ చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి
- ప్రాంతమా పదవ అంటే.. ప్రాంతానికే ప్రాధాన్యమన్నారు
- జాతిపితగా ప్రకటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలిపా
- దశాబ్దాల పోరాటానికి ..నిలువెత్తు నిదర్శనం
- తెలంగాణ ఉద్యమానికి నాంది పలికింది బాపూజీ యే
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి





**రాయికల్ రురల్ సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణ తొలి దశ ఉద్యమం నుండి పదవి కాంక్ష లేకుండా ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిన కొండ లక్ష్మణ్ బాపూజీ పోరాటాన్ని పాఠ్యాంశంలో చేర్చడంతో పాటు తెలంగాణ జాతిపితగా గుర్తించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించినట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం రాయికల్ పట్టణంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ప్రజలకు విముక్తి దొరకాలంటే ప్రత్యేక రాష్ట్రం తప్ప మరో దారి లేదనుకున్న బాపూజీ తెలంగాణ ఉద్యమానికి నాంది పలికారన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో బాపూజీది కీలక పాత్ర అని తెలంగాణ గౌరవం దెబ్బతిన్న ప్రతిసారి ఆయన తన నిరసన స్వరం వినిపించారని తెలిపారు. 90 ఏళ్ల వయస్సులో ఎముకలు కొరికే చలిలో ఢిల్లీలో దీక్ష చేశారని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే తన ధ్యేయమని చెప్పి మాటకు కట్టుబడి చివరి నిమిషం వరకు చిత్తశుద్ధితో ఉద్యమించారని గుర్తు చేసారు. నిజాం వ్యతిరేక పోరాటం, వెనుకబడిన కులాల ఉద్యమం,చేనేత సహకార ఉద్యమం,1969 లో తొలి దశ తెలంగాణ ఉద్యమం లాంటి నాలుగు రకాల ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఉద్యమ స్ఫూర్తి ప్రదాత కొండ లక్ష్మణ్ బాపూజీ అని ఉద్ఘాటించారు. అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవడంలో ప్రధాన పాత్ర పోషించింది కొండ లక్ష్మణ్ బాపూజీ అని వివరించారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి ఆరంభంలో ఉద్యమానికి మద్దతుగా కేంద్ర కార్యాలయం ఏర్పాటుకు కొండా లక్ష్మణ్ తన భవనాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. బాపూజీ నికార్సైన గాంధీయవాది అని కాంగ్రెస్ రాజకీయాల్లో ఎదిగినప్పటికీ తెలంగాణ ఆకాంక్ష కోసం మంత్రి పదవిని లెక్క చేయలేదని నైజం స్టేట్ లో తెలంగాణ పద్మశాలి సంఘం స్థాపించి ఉద్యమించారని తెలిపారు. లిక్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న కొండా లక్ష్మణ్ బాపూజీ 1952 నాన్ ముల్కీ ఆధీన ఉద్యమంలో పోరాటం చేశారన్నారు. ప్రాంతమా.. పదవ అంటే.. ప్రాంతానికే తన ప్రాధాన్యమని చాటిచెప్పిన గొప్ప మహోన్నత వ్యక్తి అన్నారు. గాంధీజీ మాదిరిగా శాంతియుత పోరాటంలో తెలంగాణ బాపూజీ గా గుర్తింపు పొందారని అందుకే కొండా లక్ష్మణ్ బాపూజీ మూడు తరాల వారికి వారధిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం,ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, కోశాధికారి ఆడెపు నర్సయ్య,యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్,పోపా సంఘం దాసరి రామస్వామి,మండల బాధ్యులు గాజేంగి అశోక్ ,

యువజన సంఘం ఉపాధ్యక్షులు సింగని సతీష్,ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్,కోశాధికారి బొమ్మ కంటి నవీన్,మాజీ అధ్యక్షులు మ్యాకల కాంతారావు,ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,సంఘం సభ్యులు మ్యాకల రమేష్,లి వాసం దిలీప్,గుట్ట సత్యనారాయణ,భూమేశ్వర్,రాజేశం,మచ్చ శేఖర్ , లక్ష్మీనారాయణ ,, మధు,సింగని శ్యాం,మాచర్ల మారుతి,ఆనందం,బొద్దుల శివ అశోక్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గిరి బలిజ జీ ఓ రద్దు చెయ్యాలి

**బలిజ కాపు వర్గాల కు బీసీ రిజర్వేషన్ -దశల వారి ఉద్యమం కొనసాగుద్ది**

**రాష్ట్రకాపు జేపసీ ఆధ్వర్యంలో ఆమరణ దీక్ష చేస్తా... గుత్తిలో రాష్ట్ర కాపు జేపసీ అధ్యక్షులు చందు జనార్దన్.**



**గుత్తి సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని బలిజ కాపు వర్గాల సమస్య ల పరిష్కారం కోసం రాష్ట్ర కాపు జేఏసీ దశల వారి ఉద్యమం కొనసాగిస్తుందని రాష్ట్ర కాపు జేఏసీ ప్రకటించింది. గిరి బలిజ జీ ఓ ను నిరసిస్తూ రాయల సీమ పర్యటన లో భాగంగా రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ అనంతపురం జిల్లా గుత్తిలో సోమవారం ఓ కార్యక్రమం లో పాల్గొన్నారు. గుత్తిలో బలిజ సంఘాల నాయకులతో కలసి సమావేశం ఐ భవిష్యత్తు ప్రణాళిక పై చర్చించారు. ఈ సందర్భం గా మీడియా తో మాట్లాడుతు కూటమి ప్రభత్వ బలిజ కాపు వర్గాలపై కక్ష పూరిత ధోరణి విధానడాలని గిరి బలిజ జీ ఓ ను రద్దు చేయాలనీ గిరి బలిజ లో బలిజ తొలగించాల ని చందు జనార్దన్ డిమాండ్ చేసారు. దొమ్మారులను గౌరవించడాన్ని బలిజ వర్గాలు స్వాగతిస్థాయి. కానీ బలిజ లో కలపదాన్ని విభేది స్తాము. గిరి బలిజ ప్రభుత్వ వైఖరి బలిజల పై దాడి గానే రాష్ట్ర కాపు జేఏసీ భావిస్తుంది. జనసేన అధినేత ఎన్నికల ముందు బలిజ కాపు వర్గాలు పెద్దన్న పాత్ర పోషించాలని యస్ సి, యస్ టీ బి సి, మైనారిటీ వర్గాలను కలుపు కొని ముందు కెల్లాలని ఆదేశించారు కులం పాటించింది. రాష్టం లో అధికార మార్పిడి కావాలని పవన్ అన్నారు. బలిజ కాపులు మార్పిడి తెచ్చారు. రాష్ట్రం లో కూటమిని అధికారం లోకి తెచ్చింది బలిజ కాపు వర్గాలు. మారేందుందుకు సామజికం గా ఆర్థికంగా రాజకీయం గా దాడులు కొనసాగుతున్నాయి. అని చందు జనార్దన్ ప్రశ్నించారు. రాష్టంలో అధికారం తెవడం ద్వారం కేంద్రం లో అధికారం తెచ్చిన ఘనత కూటమి ది దాన్ని తెచ్చిన ఘనత పవన్ కళ్యాణ్ ది కారణం బలిజ కాపులది. వెంటనే జీవో 5 రద్దు చెయాలి. దమాషా ప్రకారం రాజకీయ, ప్రభుత్వ పదవుల్లో ప్రాధాన్యత నివ్వాలి. ప్రభుత్వ ఉద్యోగులు పై దాడులు అపి దమాషా ప్రకారం ప్రాధాన్యత గల స్థానాల్లో పోస్టింగ్ లు ఇవ్వాలని రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ డి మాండ్ చేసారు. రాయలసీమ ఉమ్మడి జిల్లాల్లో ఎన్నోకల్లో అన్ని రాజకీయ పార్టీ లు బలిజల కు అన్యాయం చేశాయని ఓటు బ్యాంకు గా మాత్రమే వాడుకుంటూ మోసం చేస్తున్నారని చందు ఆవేదన వ్యక్తం చేసారు.

బలిజ కాపు, తెలగ ఒంటరి ల బీసీ రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అంటూ బీసీ రిజర్వేషన్, బలిజ వర్గ సమస్యల కోసం దశల వారి ఉద్యమం కొనసాగిస్తూ ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని చందు జనార్దన్ ప్రకటించారు.

శ్రీకృష్ణ దేవరాయ ఉద్యోగ జేఏసీ కన్వీనర్ సోమరౌతు రామకృష్ణ మాట్లాడుతు కూటమి ప్రభుత్వ హయం లో 15 నెలల కాలం లో నాలుగు డి ఏ లు పెండింగ్లో ఉన్నాయ్, పి ఆర్ సి చైర్మన్ ను ప్రకటించ లేదు. పి ఫ్ అకౌంట్ నగదు ఇవ్వడం లేదు, ఎన్నికల సమయం లో సి పి ఎస్ పరిష్కారం చేస్తానని పవన్ కళ్యాణ్ మాట ఇచ్చారని మాట నిలుపుకోవాలని సోమ రౌతు రామ కృష్ణ డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో పాల్గొన్న బలిజ సంఘంనేతలు చింతపండు రమణ నాగయ్య రాయల్,మంజు మాట్లాడుతూ రాయల సీమలో ఏ ప్రభుత్వం వచ్చిన బలిజ ల పై కక్ష సాధింపు కొన సాగుతుంద ని ఆవేదన వ్యక్తం చేసారు. కూటమి ప్రభుత్వం రావడానికి కృషి చేశామని దొమ్మరి కులాన్ని తెచ్చి బలిజల్లో కలపడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాబోయే కాలం లో మా వైఖరిని చూస్తారని హెచ్చరించారు. పూల రమణ , నాగయ్య రాయల్,హరి, టెంకాయల ఈశ్వరయ్య, మోహన్ , ఈశ్వర్ , రాజు , పాల్గొన్నారు,

# ముందస్తు సమాచారం లేకుండా నీటి మళ్లింపు?

**కేసీ నుంచి మద్దిలేరు వాగుకి నీటిని మళ్లించిన అధికారులు**

**ఉధృతంగా ప్రవహిస్తున్న మద్దిలేరు వాగు**

**పనులకు వెళ్లి పొలాల్లో చిక్కుకున్న వ్యవసాయ కూలీలు,రైతులు**

**ఈర్నపాడు మీదుగా పార్నపల్లి చేరుకున్న వ్యవసాయ కూలీలు**

**కేసీ కెనాల్ అధికారుల తీరు పై రైతుల మండిపాటు**



పొలాల్లో ప్రవహిస్తున్న మద్దిలేరు వాగు దృశ్యం



ఉధృతంగా ప్రవహిస్తున్న మద్దిలేరు వాగు

**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 22,( రిపబ్లిక్ న్యూస్):-** ముందస్తు సమాచారం లేకుండా నీటిని విడుదల చేస్తే ప్రజల ప్రాణాలతో పాటు ఆస్తులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంటుందని అధికారులు నీటిని విడుదల చేసే క్రమంలో ముందస్తుగానే సమీప గ్రామాలకు సమాచారం అందిస్తారు. ఆ తర్వాత అవసరమైన మేర నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుంది. కానీ బండి ఆత్మకూరు మండలంలో కేసీ కెనాల్ అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం గ్రామాలకు ఇవ్వకుండా కేసీ కెనాల్ నుంచి మద్దిలేరు వాగుకి నీటిని మళ్ళించారు. దీంతో వ్యవసాయ కూలీలు, రైతులు, పశువులు, గొర్రెల కాపరులు పొలాల్లోనే చిక్కుకొని ఇంటికి చేరేందుకు అవస్థలు పడాల్సి వచ్చింది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని పార్నపల్లి గ్రామ శివారులో మద్దిలేరు వాగు ప్రవహిస్తుంది.అయితే ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న మద్దిలేరు వాగు నీటితో రామాపురం పంట పొలాలు నీట మునుగుతాయన్న కారణంగా కేసి కెనాల్ అధికారులు మద్దిలేరు వాగుకి నీటిని మళ్ళించారు. అంత వరకు బాగానే ఉన్న దిగువన ఉన్న గ్రామాలకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా వాగుకు నీటిని మళ్లించడంతోనే రైతులు ఇబ్బందులు పడాల్సి వచ్చిందని పార్నపల్లి రైతులు తెలిపారు. అంతేకాకుండా లోతట్టు ప్రాంతాల్లో ఉన్న పంట పొలాలు నీట మునిగాయి.కాగా నీళ్లు మళ్లిస్తున్నారన్న సమాచారం లేకపోవడంతో అప్పటికే రైతులు, వ్యవసాయ కూలీలు, పశువులు, గొర్రెల కాపరులు పొలం పనులకు వెళ్లారు. ఆ తర్వాత కేసీ కెనాల్ అధికారులు ఉన్న పళంగా కేసీ కెనాల్ నుంచి మద్దిలేరు వాగుకి నీటిని మళ్లించడంతో మద్దిలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుందనీ చెప్పారు.దీంతో పార్నపల్లి వద్ద పంట పొలాలకు వెళ్లే దారిలో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు. వాగు దాటేందుకు కూడ అవకాశం లేకపోవడంతో పొలం పనులకు వెళ్లిన వ్యవసాయ కూలీలు, రైతులు పంట పొలాల్లోనే చిక్కుకున్నారన్నారు. మహిళలు ఇలాంటి పరిస్థితుల్లో పొలం గట్ల మధ్య సుమారు రెండు కిలోమీటర్ల మేర కాలినడక ద్వారా ఈర్ణ పాడు చేరుకొని అక్కడి నుంచి ఇంటికి చేరుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కేసీ కెనాల్ అధికారులు ఈ సమాచారం ముందస్తుగానే ఇచ్చి ఉంటే తాము ఆ పొలాలకు వెళ్లి ఇబ్బంది పడాల్సి వచ్చేది కాదన్నారు. అయితే ఇదే విషయంపై స్థానిక రైతు ఇరిగేషన్ అధికారులతో ముందస్తుగా నీటి విడుదల సమాచారం చెప్పకుండా ఎలా వదులుతారని ఫోన్లో మాట్లాడితే ఆయన నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని గ్రామానికి చెందిన మురళీధర్ రెడ్డి తెలిపారు.

### ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది - పోతిరెడ్డి మురళీధర్ రెడ్డి



మాది పార్నపల్లి గ్రామం. మా పొలాలు మద్దిలేరు వాగుకి అవతలి వైపు ఉన్నాయి. వ్యవసాయ కూలీలు పొలానికి వెళ్లిన తర్వాత కేసి కెనాల్ నీటిని మద్దిలేరుకు మళ్ళించారు. నీటిని మళ్లించే ముందు చుట్టుపక్కల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. నీటి ప్రవాహానికి దగ్గరలో ఉన్న వ్యవసాయ కూలీలు, పశువుల కాపరులు జాగ్రత్త ఉండాలని చెప్పాలి. కానీ ఇరిగేషన్ అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వకుండా నీటిని మళ్ళించారు. దీంతో పొలాలకు వెళ్లిన రైతులు, వ్యవసాయ కూలీలు పొలాల్లో చిక్కుకుపోయారు. ఆ తర్వాత వారిని ఆటోల ద్వారా ట్రాక్టర్ల ద్వారా ఇంటికి తీసుకొచ్చాం. ఇదే విషయం పై కేసీ కెనాల్ ఏఈతో ఫోన్లో మాట్లాడితే ఆయన నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. రైతులతో కలిసి ఆయనపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తాం.

### తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది - ఐధర్ వలి



మాది పార్నపల్లి గ్రామం. మద్దిలేరు వాగు అనుకుని మా పొలాలు ఉన్నాయి. పొలం పనుల కోసం వ్యవసాయ కూలీలు పొలానికి వెళ్లారు. ఇంతలో కేసీ కెనాల్ అధికారులు నీళ్లు మళ్లించడంతో మద్దిలేరు వాగు ఉధృతంగా ప్రవహించి పొలాలు నీట మునిగాయి. అప్పటికే పొలం పని చేస్తున్న వ్యవసాయ కూలీలు ఆ నీటిని చూసి భయపడి పరుగులు తీశారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా నీటిని మళ్లించడంతో తాము చాలా ఇబ్బంది పడ్డాం. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించకుండా ముందస్తుగానే సమాచారం అందించి నీటిని మళ్లించాలి.

# కిడ్నీ బాధితులకు సన్ రే భరోసా

**షుగర్ వ్యక్తికి లాప్రోస్కోపిక్ ద్వారా కిడ్నీ మార్పిడి - శస్త్ర చికిత్స విజయవంతం**






**అనంతపురం వైద్యం, సెప్టెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** నగరంలో సన్ రే ఆసుపత్రి అరుదైన ఘనత సాధించింది. ఆరు గంటల్లో కిడ్నీ మార్పిడి శాస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేశారు. 52 సంవత్సరాల షుగర్ ఉన్న వ్యక్తి కి 69 సంవత్సరాల వయసు ఉన్న ఆమె మూత్రపిండాలను సేకరించి లాప్రోస్కోపిక్ ద్వారా మార్పిడి చికిత్స చేసి విజయవంతం చేశారు. సన్ రే ఆసుపత్రిలో రూ. 6.50 లక్షల రూపాయలకు కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు చేసి రోగి ప్రాణాలను కాపాడినట్లు సన్ రే ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా పత్రిక విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నగరంలోని సన్ రే ఆసుపత్రిలో సోమవారం కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సను వైద్య సిబ్బంది విజయవంతంగా నిర్వహించారన్నారు. పేషెంట్ జలంధర్ రెడ్డి (52) కి తల్లి ఈశ్వరమ్మ (69) కిడ్నీ మార్పిడి కోసం నెల రోజుల క్రితం సన్ రే ఆస్పత్రికి వచ్చారని ఆసుపత్రి వైద్యులు పేర్కొన్నారు. షుగర్ పేషెంట్ అయిన జలంధర్ రెడ్డికి పరీక్షలు నిర్వహించిన అనంతరం ఈశ్వరమ్మ కిడ్నీ ని జలంధర్ రెడ్డికు సరిపోతుందని నిర్ధారించుకున్న తర్వాత ఆదివారం కిడ్నీ ఆపరేషన్ ను నిర్వహించారన్నారు. వారం రోజుల్లో ఆయన కిడ్నీ చాలా విజయవంతంగా ఎలాంటి సమస్యలు లేకుండా పనిచేస్తుందని తెలిపారు. సోమవారం జలంధర్ రెడ్డి తల్లి ఈశ్వరమని డిశ్చార్జ్ చేశామని తెలియజేశారు. అనుభవజ్ఞులైన డాక్టర్లు ఉండడం వల్ల లాప్రోస్కోపిక్ ద్వారా చేసి మూడవ రోజునే ఈశ్వరమని ఇంటికి పంపించామన్నారు. ఈ కిడ్నీ మార్పిడి చికిత్స ఎంతో కఠినమైన సర్జరీ అని అయితే విజయవంతంగా నిర్వహించామని తెలుపుతూ దీనికి మీ అందరి సహకారం అందించాలన్నారు. ఈశ్వరమ్మకు షుగర్ లేదు బీపీ మాత్రమే ఉంది. బిపి ఉన్న ఆమెకు కంట్రోల్ అవుతా ఉండే మెడిసిన్ తో వాళ్లను దాతగా స్వీకరించవచ్చున్నారు. కిడ్నీ ఆపరేషన్ ఐదు గంటల సమయం నుండి 6 గంటల సమయం పడుతుందని మొదట రెండు గంటల్లో దాత నుంచి కిడ్నీ తీస్తామని వాటి తరువాత మూడు గంటల్లో



కిడ్నీని తీసుకొచ్చి పేషెంట్ కి అమరుస్తామన్నారు. అతనికి ఉండే వాడే మందులను సమస్యలను దృష్టిలో ఉంచుకొని సన్ రే వైద్యుల ఆధ్వర్యంలో 6.50 లక్షలకు కిడ్నీ మార్పిడి చేసామన్నారు. సాధారణంగా ఆరు లక్షల నుంచి 8 లక్షల దాకా ఖర్చవుతుందని తెలిపారు. మొట్టమొదటిసారిగా కిడ్నీ ట్రాన్స్ప్లంటేషన్ అనేది లాప్రోస్కోపి పద్ధతిలో జరిగిందని అయితే రాయలసీమలోనే అరుదుగా జరుగుతాయని తెలిపారు. అనంతపురాన్ని ఈ స్థాయికి తీసుకుపోవడానికి చేసిన కృషి వైద్యులదే అని అన్నారు. పేషెంట్లకు ఇలాంటి సర్వీసును అందించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతపురానికి వన్నెతెచ్చిన అరుదైన శస్త్ర చికిత్స అని అన్నారు. ఆపరేషన్ విజయవంతం అయిన సందర్భంగా వైద్యులు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.అనంతపురంలో కిడ్నీ మార్పిడి చేసిన ఆసుపత్రులలో ఒకటి కావడం గర్వకారణంగా ఉంది అని సన్ రే వైద్యులు తెలిపారు.

# ఘనంగా దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు



**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు.అమ్మవారి మండపాన్ని వివిధ పుష్పగుచ్చాలతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. భారీ పూలమాలను అమ్మవారికి వేసి ఎంపీ అంబిక, చైర్మన్ మురళీధర్ దర్శించుకున్నారు. అర్బన్ బ్యాంక్ ముందు బ్యాంక్ పాలకవర్గం, సిబ్బంది శరన్నవరాత్రి మహోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్ జేఎల్ మురళీధర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నృత్య కళాకారులు పాల్గొని ప్రదర్శన చేశారు. నృత్య కళాకారుల నాట్యాన్ని తిలకించిన ఎంపీ అంబిక ,బ్యాంక్ చైర్మన్ మురళీధర్ తోపాటు సిబ్బంది తదితరులు ఉన్నారు.




## ఓంకారంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం





**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్ ):-** నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారి వెలసిన ఓంకార క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు సోమవారం ఉమామహేశ్వరి అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగ ప్రసాద్ సోమయాజుల పల్లె గ్రామానికి చెందిన అల్లే చెన్నారెడ్డి దంపతులతో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చక్రపాణి అమ్మవారిని శ్రీ రాజ రాజేశ్వరి దేవిగా అలంకరణ చేశారు. తర్వాత అమ్మవారికి ప్రత్యేకంగా రుద్రాభిషేకం, మహాకాళి, మహాలక్ష్మి ,మహా సరస్వతి దేవి కలశ స్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో భక్తులు పాల్గొని స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్రానికి చేరుకున్న భక్తులకు కాశిరెడ్డి నాయన ఆశ్రమ నిర్వాహకులు అన్నప్రసాద వితరణ చేశారు.

## స్మశాన వాటికలను కబ్జా ల నుండి కాపాడాలని తహసిల్దారికి వినతిపత్రం ఇచ్చిన సిపిఐ పార్టీ



**గుత్తి సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)** గుత్తి పట్టణ పరిధిలో ఉన్న కర్నూలు రోడ్డు మోడల్ స్కూల్ ఎదురుగా గల స్మశాన వాటిక కబ్జాల గురి ఆయింది భారత కమ్యూని స్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఈ యొక్క స్మశానానికి గురించి ఎమ్మార్వో పుణ్యవతి కి విన్నతి పత్రం సమర్పించడం జరిగింది విషయమేమనగా సర్వే నం బర్ 548,687,గల సర్వే నం బర్లలో యొక్క స్మశాన వాటి క చాలా పురాతనమైనది ఈ క్కడ కోళ్లఫారం కి సంబం ధించిన ఎస్సీ కమ్యూనిటీ వారు మరియు పట్టణంలో ఉన్నటువంటి బీసీ యాద వులకు సంబంధించిన ఈ స్మశాన వాటికను ఇక్కడే గత కొద్ది కాలంగా మైనార్టీకి సంబంధించినటువంటి ఒక వ్యక్తి స్థలంలో ఇటికలు పోసుకుంటూ జీవనం చేసే వాడు ఇప్పుడు అతని కుమా రులు బిజెపి నాయకులుగా చలామణి అవుతున్నారు ఆ ముసుగులో దీన్ని ఒక ఏడు మందికి పట్టాలు ఇచ్చినారు అని కూడా వారు చెప్తున్నా రు వారు ఈ పట్టాలు ఎమ్మార్వో ఇచ్చార లేక ఏ అధి కారులు ఇచ్చారు అనేది కూ డా వెరిఫికేషన్ చేయాల్సిన అవసరం ఇప్పుడున్నటు వంటి అధికారులు చెపాల్సి ఉంది అది గ్రామం మట్టంలో కూడా పంచాయితీ మ్యాపు లో కూడా స్మశానంగానే చూపబడుతుంది మరి హిందువులకు సంబంధించిన ఈ స్మశాన వాటికని కబ్జాదారుల నుండి కాపాడి దానికి కాంపౌండ్ వాల్ కూడా ఏర్పాటు చేసి స్మశాన వాటికను కాపాడాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం ఈ కార్య క్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రామదాసు,పట్టణ కార్యదర్శి రాజు యాదవ్, సహాయ కార్యదర్శి నజీర్, వెంకటేష్ దస్తగిరి శివ సీని యర్ నాయకులు డానియల్ గోపాల్ నాగార్జున తదిర్లు పాల్గొనడం జరిగింది.

## విజయవాడ ఉత్సవ్ మహెూత్స వంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట సెప్టెంబర్22 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పున్నమి ఘాట్లో ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవ్ మహెూత్సవంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “దుర్గమ్మ ఆశీస్సులతో ప్రతి ఏడాది దసరా ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. కృష్ణానది తీరంలో జరుగుతున్న ఈ ఉత్సవం ఆధ్యాత్మిక స్ఫూర్తినిస్తూ, సంస్కృతి సాంప్రదాయాలను మరింత వెలుగులోనికి తీసుకొస్తుంది. ఇలాంటి మహెూత్సవాలు ఐక్యత, ఆనందం, భక్తి భావాలను పెంచుతాయి” అని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, భక్తులు, నగరవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## తెదేపా మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి సుడిగాలి పర్యటన





**చౌడేపల్లి సెప్టెంబర్ 22 రిపబ్లిక్ న్యూస్** తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి సోమవారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అక్కడికి వచ్చిన సమస్యలపై తహసిల్దార్ ఆధ్వర్యంలో సమస్యలను పరిష్కరించారు. అనంతరం పెద్ద ఎల్లకుంట్ల పంచాయతీ లోగల మణుగూరు అమ్మ గంగమ్మను ఆయన సేవించారు. అమ్మ గుట్ట వరకు రోడ్డు సౌకర్యం కావాలని ప్రజల నుంచి వినతి నీ అందుకుని వెంటనే సంబంధిత అధికారికి ఫోన్ ద్వారా సమస్యను తెలిపి రోడ్డును మంజూరు చేయించారు .దీంతో ఆయనకు కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోయకొండ సుబ్రమణ్యం,పవన్, అర్జున్ రాయల్, గిరి నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు దసరా మహెూత్సవాలు



**చౌడేపల్లి సెప్టెంబర్ 22 రిపబ్లిక్ న్యూస్** చౌడేపల్లి మండలం దిగుపల్లి గ్రామం నందు కొలువైనటువంటి శక్తి క్షేత్రమైన శ్రీ బోయకొండ గంగమ్మ తల్లి ఆలయంలో దసరా మహెూత్సవాలు ఘనంగా నిర్వహించబోతున్నారాని కార్యనిర్వహణాధికారి మరియు ఉప కమిషనరు ఏకాంబరం తెలిపారు. ఆయన మాట్లాడుతూ 23 వ తేదిన శ్రీ బాల త్రిపుర సుందరి దేవి, 24వ తేదీన శ్రీ పార్వతి దేవి, 25వ తేదీన శ్రీ అన్నపూర్ణాదేవి, 26వ తేదీనశ్రీ ధనలక్ష్మి దేవి, 27వ తేదీన శ్రీ శాకంబరీ దేవి, 28వ తేదీనశ్రీ మహా చండీదేవి, 29వ తేదీన శ్రీ సరస్వతి దేవి, 30వ తేదీన శ్రీ దుర్గాదేవి, 1 వ తేదీన శ్రీ మహిషాసుర మర్దిని దేవి,2 వ తేదీన శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిస్తారు. ఈ దసరా మహెూత్సవాలలో కోర్కెలు తీర్చే కల్పవల్లి అనుకునే మన శ్రీ బోయకొండ గంగమ్మ తల్లి కృపకు పాత్రులు కావాలని కోరుకుంటున్నాం. దసరా మహెూత్సవాలలో అమ్మవారిని దర్శించే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకున్న దేవాదాయ శాఖ తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని, క్యూ లైన్లు లో త్రాగునీటి సౌకర్యం, అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలిపారు.

# నంద్యాల మున్సిపాలిటీలో "పంచాయితీ' ల నిర్లక్ష్యం

▸పంచాయతీలను విలీనం చేసిన పట్టించుకోని మున్సిపల్ అధికారులు

▶మున్సిపాలిటీలో పునర్విభజనతో వార్డులు 50కి పెరిగే అవకాశం

▶పెరిగిన వార్డుల ఇండస్ట్రియల్ పన్నులతో మున్సిపాలిటీకి భారీ ఆదాయం ▶ నంద్యాల కార్పొరేషన్ కల నెరవేరేనా

**నంద్యాల సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్) :** దేవుడు వరమిచ్చినా పూజారి వరం ఇవ్వడం లేదని సామెత నంద్యాల మున్సిపాలిటీ అధికారులు రుజువు చేస్తున్నారని పట్టణంలో పలువురు నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నంద్యాల జిల్లా గా రూపాంతరం చెందకు ముందు ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం లో భాగంగా 2019లో నంద్యాల మండలంలోని ఊరు మాల్పురం, పోలూరు, రైతు నగరం, కొత్తపల్లె ,పెద్ద కొట్టాల ,అయ్యలూరు గ్రామపంచాయతీలను నంద్యాల మున్సిపాలిటీలో విలీనం చేసింది. వీటిలో ఊరు మార్పులం సంబంధించి ఆటో నగర్ ప్రాంతం ,ఊరుమాల్పురం గ్రామం ,రైతు నగరం ప్రాంతం, క్రాంతి నగర్, పొన్నాపురం 1, పోన్నాపురం 2 గా ఆయా వార్డులలో కలిపేశారు. దీంతో నంద్యాల మున్సిపాలిటీలో వార్డుల సంఖ్య 42 కు పెరిగింది. కానీ కొత్తపల్లి, పెద్ద కొట్టాల, అయ్యలూరు పోలూరు ను పట్టణంలోని అతిపెద్ద వార్డులను పునర్విభజన చేయకపోవడంతో అలాగే ఉన్నాయి సెప్టెంబర్ 3న ఎలక్షన్ కమిషన్ ఆంధ్రప్రదేశ్లో స్థానిక సంస్థల ఎన్నికలను వార్డుల పునర్విజన, నూతన వార్డుల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది కానీ 20 రోజులు దాటిన ఇంతవరకు మున్సిపాలిటీలో అధికారులు వార్డుల పెంపుదల, పునర్విభజనపై కనీస చర్యలు కూడా చేపట్టలేదు ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన ప్రకారం జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించుకుని ఫలితాలు వెలువడుతాయని సూచించింది .స్థానిక సంస్థల ఎన్నికలకు కేవలం మూడు నెలల సమయం మాత్రమే ఉంది అయినా ఇప్పటివరకు వార్డుల పునర్విభజన పెంపుదలపై ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదేశాలు రాలేదంటూ అధికారులు




మీనమేషాలు లెక్కిస్తున్నారు. అయ్యలూరు ,పెద్ద కొట్టాల నందు ఇటికల బట్టీలు, ఇండస్ట్రీలు ఎక్కువగా ఉన్నాయి. వీటిని మున్సిపాలిటీ వార్డులో కలపడం వలన పన్నులు రూపంలో మున్సిపాలిటీకి అధిక ఆదాయం వస్తుంది. కల్వకుర్తి నుండి తిరుపతి 64 కె జాతీయ రహదారి కొత్తపల్లి, పెద్ద కొట్టాల ,అయ్యలూరు ప్రాంతాల ను కలుపుతూ వెళ్తుంది .కావున ఈ ప్రాంతాలు మున్సిపాలిటీలో వార్డులలో చేరిక వలన అభివృద్ధి చెంది మున్సిపాలిటీ పన్నులు పెరిగి ఆదాయం మున్సిపాలిటీకి వస్తుంది. పట్టణంలోని 38వ వార్డు అత్యధిక జనాభా అధిక ఓట్లతో కలదు. ఇటువంటి పెద్దవార్డులను కూడా పునర్విభజన చేసి రెండు లేదా మూడు వార్డులుగా పెంపొందించడం వలన పట్టణంలోని వార్డుల సంఖ్య 50 కి పైగా పెరగవచ్చు. 2010 జనాభా లెక్కల ప్రకారం రెండు లక్షల కు పైగా ప్రజలు ఉండదా నంద్యాల మున్సిపాలిటీ లో సుమారుగా మూడున్నర లక్షకు పైగా ప్రజలు ఉన్నారు. మున్సిపాలిటీని కార్పొరేషన్ చేయడానికి 5 లక్షల జనాభా ఉండాలి కానీ మున్సిపాలిటీలో వార్డుల సంఖ్య 50 కి పైగా ఉంటే కార్పొరేషన్ చేయవచ్చునని నిపుణులు చెబుతున్నారు. నంద్యాల మున్సిపాలిటీ కార్పొరేషన్ అయితే ప్రభుత్వం నుండి అభివృద్ధి కొరకు అధిక నిధులు మంజూరు అవుతాయి. కార్పొరేషన్ స్థాయిలో నంద్యాల లో అభివృద్ధి పనులు మాస్టర్ ప్లాన్ అనుమతులు వారాల వ్యవధిలో అమలు అవుతాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల నుండి సీనియర్ నాయకులు మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డుల పునర్విభజన , పెంపుదలపై మున్సిపల్ అధికారులు పట్టించుకోకుంటే కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందని కొందరు విమర్శిస్తున్నారు.

## ఫెన్సింగ్ విజేత పబ్బతి చిన్మయికి ప్రశంసలు





**నంద్యాల సెప్టెంబర్ 22( రిపబ్లిక్ న్యూస్) :** ఉత్తరాఖండ్ నందు జరిగిన జాతీయ ఫెన్సింగ్ పోటీలలో పబ్బతి చిన్మయి శ్రేయ సత్తా చాటి ఏషియన్ ఫెన్సింగ్ పోటీలకు సారథ్యం వహించింది. ఏషియన్ ఫెన్సింగ్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి 26వ ర్యాంకు సాధించింది ఫెన్సింగ్ క్రీడలో రాయలసీమ నుండి అంతర్జాతీయ ఫెన్సింగ్ క్రీడలలో సత్తా చాటిన మొట్టమొదటి ఫెన్సింగ్ క్రీడాకారిణిగా రికార్డు నెలకొల్పింది. శనివారం నంద్యాలకు చేరుకున్న పబ్బతి చిన్మయికి పట్టణంలోని క్రీడాభిమానులు, పుర ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. సోమవారం ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు బిల్డర్ పబ్బతి వేణుగోపాల్ నివాసమున్న పద్మావతి నగర్ లోని స్వగృహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్ ఎం డి ఫిరోజ్, 12వ వార్డు కౌన్సిలర్ కండే శ్యాంసుందర్లాల్ ,ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బింగు మళ్ల శ్యాంసుందర్ గుప్తా ,చంద్రశేఖర్ , వెంకటేశ్వర కాఫీ వర్క్స్ శ్రీనివాస దత్తాత్రేయ శేఖర్ తదితర ఆర్యవైశ్య నాయకులు వెళ్లారు.అనంతరం పబ్బతి చిన్మయి శ్రేయ ను శాలువా కప్పి అభినందించారు ఫెన్సింగ్ క్రీడలో నంద్యాల జిల్లా పేరును దేశవ్యాప్తంగా తెలిసేలా చేసినందుకు ప్రశంసించారు పబ్బతి చిన్మయి కోచ్ లక్ష్మణ్ కు అభినందనలు తెలిపారు

## పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 95 ఫిర్యాదులు

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో సత్వర న్యాయం అందిస్తాం**

**ఫిర్యాదులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి**

**పోలీస్ అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్**



**నంద్యాల క్రైం,సెప్టెంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):**పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఫిర్యాదిదారుల నుంచి 95 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూసుకోవాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు.

## మహా వైభవంగా ప్రారంభమైన దసరా నవరాత్రి మహోత్సవాలు

- మయూర వాహనంపై కొలువైన శ్రీ శ్రీశైల పుత్రీ దుర్గ
- ఆలయ మాడవీధుల్లో మయూర వాహనంపై ఉత్సవ సేవ
- సాంస్కృతిక కార్యక్రమాల్లో అమ్మవారికి నృత్య నీరాజనం



**మహానంది, సెప్టెంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):** మహానందిలో దసరా నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మొదటి రోజు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు చెందూరి రవిశంకర్ అవధాని, ఋత్వికులు, అర్చకులు ఉదయం నుంచి శాస్త్రోక్తంగా పూజలు చేపట్టారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, దీక్షాధారణ, కంకణ ధారణ పూజలు జరిపారు. తెల్లవారుజామున శ్రీ కామేశ్వరీ అమ్మవారికి విశేషద్రవ్య అభిషేకం, నవరాత్రి అర్చన అనంతరం నవరాత్రి యాగశాలలో గణపతిపూజ, పుణ్యాహవాచనం పంచగవ్యప్రాశన, ఋత్విక్వరుణ, దీక్షాధారణ, అఖండదీపస్థాపన, నవదుర్గా కలశస్థాపన,శ్రీచక్ర నవావరణార్చనలతో ఉత్సవాలను ప్రారంభించారు.



**మయూర వాహనంపై విహరించిన శ్రీశైల పుత్రీ దుర్గ**

దసరా నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మహానందిలో కొలువైన శ్రీ కామేశ్వరీ దేవి అమ్మవారు సోమవారం రాత్రి శ్రీ శైలపుత్రీ దుర్గ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక అలంకార మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారిని మయూర వాహనంపై కొలువు తీర్చి మాడవీధుల్లో ఉత్సవం కన్నుల పండుగగా జరిపారు. స్థానిక భక్తులతో పాటు మహానంది క్షేత్రానికి వచ్చిన వివిధ ప్రాంతాల భక్తులు ఉత్సవాన్ని కనులారా తిలకించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.






## మహానంది టెంపుల్ నందు ఆక్టోపస్ బృందంచే మాక్ డ్రిల్ నిర్వహణ

**నంద్యాల క్రైం,సెప్టెంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు తీవ్రవాద నిరోధక దళమైన ఆక్టోపస్ కమాండోలు (తీవ్రవాద యాంటీ టెర్రరిస్టు స్క్వాడ్) వారు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ సూచనలతో నంద్యాల సాయుధ బలగాల అదనపు ఎస్పీ, శ్రీనివాస రావు పర్యవేక్షణలో ఆక్టోపస్ డిఎస్పీలు తిరుపతి రావు, జగ్గు నాయుడు వారి సిబ్బంది మహానంది టెంపుల్ నందు సోమవారం మాక్ డ్రిల్ చేయడమైనది. ఏదైనా టెంపుల్ లేదా ఇతర ముఖ్యమైన బిల్డింగ్ లపై ఉగ్రవాద దాడులు, బాంబు పేలుళ్లు, లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రణాళిక ప్రకారం ఎలా స్పందించాలి, టెంపుల్ అధికారులు, లోకల్ పోలీస్, రెవెన్యూ, పంచాయితీ, ఫైర్ డిపార్ట్మెంట్, మెడికల్ మరియు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వాళ్ళ సమన్వయంతో ఎలా పనిచేయాలి, పౌరులను ఎలా సురక్షితంగా ఉంచాలి అనే అంశాలపై తమ సన్నద్ధతను, సామర్థ్యాన్ని పరీక్షించుకోవడం కోసం ఆక్టోపస్ బృందం మాక్ డ్రిల్ ద్వారా అన్నీ డిపార్ట్మెంట్ వారికి శిక్షణ ఇవ్వడం జరిగినది. ముందుగా ఉదయం మహానంది



ఈఓ ఆఫీసు నందు నంద్యాల ఏఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాస రావు పర్యవేక్షణలో ఆక్టోపస్ డిఎస్పీలు తిరుపతి రావు, జగ్గు నాయుడు గారు ఒక సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో శశిధర్ రెడ్డి, సూపరింటెండెంట్, మహనందీశ్వర దేవస్థానం, రామమోహన్ రెడ్డి, ఎస్ఐ మహానంది సిబ్బంది రమాదేవి, తహాశీల్దార్, మహానంది, రఘునాద్, ఫైర్ ఆఫీసర్, నంద్యాల, మహబూబ్ దౌల ఎంపిడిఓ, మహానంది డా.భగవాన్ దాస్, మెడికల్ ఆఫీసర్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగినది. టెంపుల్ పైన అనుకోకుండా




ఏదైనా టెర్రర్ ఎటాక్ జరిగినప్పుడు ఏ డిపార్ట్మెంట్ వాళ్ళు ఎలా స్పందించాలి, వారు ఏమి పని చెయ్యాలి, మిగతా డిపార్ట్మెంట్ వారిని ఎలా సమన్వయం చేసుకోవాలి అని ఆక్టోపస్ టీం అన్నీ డిపార్ట్మెంట్ వాళ్ళకి విపులంగా వివరించడం జరిగినది. తరువత పైన తెలిపిన అన్నీ డిపార్ట్మెంట్ వారి సమన్వయంతో ఒక ఫేక్ ఫోన్ కాల్ ద్వారా సమాచారం తెలీసుకొని 21.09.2025 వ తేదీ రాత్రి 21:00 గంటల నుంచి అర్ధరాత్రి 01:30 గంటల వరకు మహానంది టెంపుల్ నందు ఆక్టోపస్ జట్టు మాక్ డ్రిల్ చేయడం జరిగినది.

## పలు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ









**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని ఎస్.డి.పి.ఓ కార్యాలయం, తాలూకా పోలీస్ స్టేషన్ ను, సెంట్రల్ క్రైమ్ పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, నంద్యాల పోలీస్ క్వార్టర్స్ పరిసర ప్రాంతాలను సోమవారం జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తాలూకా పోలీస్ స్టేషన్ వద్దకు రాగానే ముందుగా ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని పోలీసుల పనితీరుపై ఆరా తీశారు. అనంతరం స్టేషన్ పరిసరాలు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పలు రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ క్వార్టర్స్ వద్ద గల పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్ ను సందర్శించి ఇక్కడ ఉన్న మందుల వివరాలు డాక్టర్ల పనితీరు మొదలగు వాటిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నంద్యాల ఎస్.డి.పి.ఓ కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులను పరిశీలించి నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది. అనంతరం మహిళా పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది వివరాలు వారు చేయుచున్న విధుల గురించి ఆరా తీశారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన శక్తి యాప్, సైబర్ క్రైమ్, మహిళలు చిన్నపిల్లలపై జరిగే నేరాలపై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నంద్యాల పట్టణంలోని సెంట్రల్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి సిబ్బంది వివరాలు, లాకప్ గదులు, పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన నేరస్తుల ఫోటోల వివరాలు, సిబ్బంది నిర్వహించుచున్న విధులు మొదలగువాటి గురించి అడిగి తెలుసుకుని సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్ తో మాట్లాడుతూ మీకు అప్పగించిన కేసుల దర్యాప్తులో, నేరస్తులను కనుగొనేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని పలు సూచనలు చేయడం జరిగింది. నంద్యాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసి పలు కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ పరిధి, స్టేషన్ పరిధిలోని ప్రజల నిష్పత్తి, నేరాలు అదుపు చేయడంలో తీసుకుంటున్న చర్యలు, స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు నేర చరిత్ర కలిగిన వ్యక్తులు మొదలగు వాటిపై ఆరా తీశారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు అప్డేట్ లో ఉంచుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి ఆల్ఫోన్స్, ట్రైనింగ్ డిఎస్పి రాజసింహారెడ్డి పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించాం..

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23రిపబ్లిక్ న్యూస్**
పెద్ద శంకరంపేట్ మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అందరికీ కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించడం జరిగిందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు.. సోమవారం సాయంత్రం పెద్ద శంకరంపేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. గతంలో పెద్దశంకరపేట మండల పరిధిలోని ఇసుకపాయల తాండాకు చెందిన సుమలత అనే మహిళకు 2017లో వివాహం జరిగిందని ఉద్దేశపూర్వకంగా కళ్యాణ లక్ష్మి చెక్కు ఇవ్వలేదని తనపై కాంగ్రెస్ నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారన్నారు.. ఆమె భర్త నాలుగు వివాహాలు చేసుకున్నట్లు అధికారులు గుర్తించి చెక్కు మంజూరు చేయలేదని వివరించారు.... ప్రస్తుత %మీూా% సంజీవరెడ్డి గత సంవత్సరం నర నుండి దాదాపు రెండు సంవత్సరాల నుండి వివిధ గ్రామాలకు చెందిన 12 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి అప్లికేషన్ లపై %ఎశ్రీఝ% సంతకాలు పెట్టకుండా ఆపుతున్నారని అందుకు సంబంధించిన ఆన్లైన్ స్టేటస్ పేపర్లు సాక్ష్యంగా ఉన్నాయని చూపించారు.... వీటిపై కలెక్టర్కు కూడా కంప్లైంట్ ఇచ్చి తొందరగా లబ్ధిదారులకు చెక్కులు అందేలా చూడాలని కలిసి వచ్చామని చెప్పారు... కక్షపూరిత రాజకీయాలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. నాయకులు రమేష్ దత్తు మాణిక్ రెడ్డి సుభాష్ అశోక్ అంజయ్య గోపాల్ యాదవ్ సాయిలు తదితరులు పాల్గొన్నారు...

# ముత్యంపేట్ చక్కర ఫ్యాక్టరీ పున ప్రారంభించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## మెట్ పల్లి పట్టణంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తో కలసి విలేకరులసమావేశం

**మెట్టుపల్లి, సెప్టెంబర్ 22, రిపబ్లిక్ న్యూస్:**
బ్యాంకులలో ఉన్న బకాయిలు చెల్లింపుకు 172 కోట్ల నిధులు మంజూరు చేయడమే ముఖ్యమంత్రి గారి చిత్తశుద్ధిరైతాంగం చక్కర కర్మాగారం పున: ప్రారంభం, పసుపు బోర్డు ప్రారంభం రైతులకు సెంటిమెంట్గా మారాయి. వరికి ప్రత్యామ్నాయంగా దాదాపు 3 దశాబ్దాలుగా రైతులు ఆరుతడి పంటలు మొక్కజొన్న, చెరుకు ఉత్పత్తిపై ఆధారపడ్డారు.సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో చక్కర కర్మాగారంలో 51శాతం వాటా విక్రయించి, ప్రైవేటీకరణ చేశారు. ఉద్యమ సమయంలోప్రైవేట్ యాజమాన్యంలో ఉన్న చక్కర కర్మాగారం తెలంగాణ ప్రభుత్వ పరంగా నిర్వహించాలనే ఉద్యమించారు. ప్రభుత్వపరంగా చక్కరకర్మాగారం నిర్వహించాలని రత్నాకర్రావు సబ్ కమిటీ నివేదిక అందజేసింది.





తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చక్కర కర్మాగారం ప్రభుత్వ పరంగా నిర్వహించాల్సి ఉండగా, పూర్తిగా మూసివేశారు. రైతులు ప్రత్యామ్నుయపంటగా మొక్కజొన్న సాగుకు మళ్లారు.పీసీసీ అధ్యక్షుడి హెరీదాలో రేవంత్ రెడ్డి చక్కర కర్మాగారం సందర్శించి, పున: ప్రారంభిస్తామని హామీ ఇచ్చి, ప్రభుత్వం ఏర్పడిన తర్వాతచక్కర కర్మాగారం ఏర్పాటు చేస్తామని గవర్నర్ ప్రసంగంలోసైతం పేర్కొని, ఆ దిశగా చర్యలు చేపట్టారు. శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో పునఃప్రారంభంపై విధివిధానాలపై కమిటీ వేశారు. కమిటీలో నేను కూడా సభ్యుడిగా చక్కర కర్మాగారం సందర్శించి, పరిశీలించినం.ప్రైవేట్ యాజమాన్యం ఆధ్వర్యంలో చక్కర కర్మాగాల ఆస్తులు బ్యాంకుల్లో తనఖా పెట్టి అప్పులు తీసుకువచ్చారు.శ్రీధర్ బాబు కమిటీ సిఫార్సుల మేరకు చక్కర కర్మాగారం పున: ప్రారంభించాలనే ఆలోచనకు కార్యరూపం దాల్చేందుకు బ్యాంకుల్లో తనఖాపడిన ఆస్తులు స్వాధీనం చేసుకునేందుకు బ్యాంకులకు సింగిల్ సెటిల్మెంట్ కింద రూ.172 కోట్లు చెల్లింపు చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికినిదర్శనం.మారిన కాలానికి అనుగుణంగా బోధన ప్రాంతంలో రైతులు పామాయిల్ సాగుపై ఆసక్తి చూపుతున్నారు. జగిత్యాల జిల్లాలో ప్రస్తుతం కూడాగాయత్రి చక్కర కర్మాగారంపై ఆధాపడి కూడా దాదాపు 1500 హెక్టార్లలో చక్కర సాగు చేస్తున్నారు. చక్కర సాగులో ఒక్కసారి పెట్టుబడితోమూడేళ్లు దిగుబడి వస్తుంది. చక్కర సాగు హార్వేస్టింగ్లో ప్రభుత్వం తోడ్పాటు అందించినట్లయితే రైతులకు ప్రోత్సాహకంగా ఉంటుంది.చక్కర కర్మాగారం పునః ప్రారంభం కావాలంటే పదివేల ఎకరాల్లో చక్కర సాగు చేయాల్సి ఉంటుంది.

ఫ్యాక్టరీ ప్రారంభిస్తామనే విశ్వాసం రైతుల్లో కల్పిస్తే, చక్కర సాగు చేసే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఏ మేరకు రైతుకు తోడ్పడుతుంది.నూతన ఫ్యాక్టరీలకు విద్యుత్, నీరు, జీఎస్టీ రాయితీలు అందిస్తుంది అనేది ప్రధానం. కేంద్ర ప్రభుత్వం సైతం వ్యవసాయ పనిముట్లపై జీఎస్టీ సైతంసరళీకృతం చేసింది.జగిత్యాల ప్రాంత రైతుల అభిప్రాయాలు, మనోభావాలు తెలుసుకునేందుకు.. పరిశ్రమల శాఖ కార్యదర్శి తోపాటు వ్యవసాయ శాఖ కమిషనర్ రైతులఅభిప్రాయాలను సేకరించేందుకు ఈ నెల 26న వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నాం. రైతాంగం రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి.

పసుపు బోర్డు ఏర్పాటు పట్ల రైతులు రాజకీయాలకు అతీతంగా ఆలోచించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తన క్యాంపుకార్యాలయాన్ని పసుపు బోర్డు కార్యాలయానికి అందజేశారు. నాణ్యమైన విత్తనం పొందినప్పుడు మరింత దిగుబడి పెరిగే అవకాశం ఉంది. గతంలో 20వేల ఎకరాల్లో చక్కర సాగు చేపట్టారు. ప్రస్తుతం కర్మాగారం పున: ప్రారంభించేందుకు కనీసం పదివేల ఎకరాల సాగుకు చేపట్టాల్సిన అవసరం ఉంది. వరికి ప్రత్యామ్నయంగా మొక్కజొన్న సాగుకు క్వింటాల్కు మద్దతు ధర రూ.2400 అందిస్తున్నాం. గతంలో మార్కెఫెడ్ ఆధ్వర్యంలోకొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినం. ఈ ఏడాది కూడా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు అక్టోబర్ 6 నుండి ప్రారంభించాలని, సన్న రకాలకు ప్రభుత్వం బోనస్ ప్రకటించడంతో రైతులు అధికంగా సన్నరకాలు సాగు చేపట్టిన నేపథ్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సైతంప్రారంభించాలని కోరారు. చక్కర కర్మాగారం పున: ప్రారంభించేందుకు రైతులను ప్రోత్సహించాలని సూచించారు. చక్కర కర్మాగారం పునః ప్రారంభం జగిత్యాల జిల్లాకు ఒక వరం లాంటిది అని మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి అన్నారు. ఈ మీడియా సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,సత్యనారాయణ,కిషాన్ సెల్ అధ్యక్షులు జలపతి రెడ్డి,మాజీ %గ్రూజ% లు ఆకుల లింగారెడ్డి,కొమతము రాజం,మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి,వెంకట్ రెడ్డి ,పట్టణ కార్యదర్శి రాంప్రసాద్,సంతోష్ రెడ్డి,ముఖిము,గాజా రాజారెడ్డి,రాజేష్,జీవన్ ,షేక్ మహ్మద్,మహేందర్, జాకీర్,జగన్ రావు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేసే అవకాశం ప్రభుత్వానికి ఉందా?

### గ్రంథాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు?

### మేజర్ పంచాయతీల్లో మినీ గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతో ఉపయోగకరం

### గ్రంథాలయాలు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**శ్రీ సత్య సాయి ప్రతినిధి, సెప్టెంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):**
గ్రంథాలయాలు దేవాలయాలు విద్యాలయాలు మానవ జీవిత మునుగడకు ప్రతిరూపాలు. ఆనాటి ప్రముఖ కవి విద్య సంస్కర్త రచయిత చిలకమర్తి లక్ష్మీనరసింహం చెప్పిన ఒక మాటను ఉదాహరణంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో గ్రంథాలయాల అభివృద్ధి వాటిలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర అమరావతి రాజధానిలో ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో సోమవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో గ్రంథాలయాల అభివృద్ధిపై ప్రత్యేకంగా మాట్లాడుతూ గాలి నీరు లేక బ్రతకవచ్చునేమో గ్రాసమును లేక ఎట్లెట్లో గడపవచ్చునేమో.. గడపవచ్చునే ఒక గడియ నైన గ్రంథము లేని గ్రామం నందు....అని ఆనాటి కవి చిలకమర్తి లక్ష్మీనరసింహం చెప్పిన మాటలను , గాలి నీరు ఆహారం లేకపోయినా ఎలాగో బతకవచ్చు గ్రంథాలయాలు లేని గ్రామాలలో బతకడం కష్టమని ప్రముఖ మహా కవి చెప్పిన మాటలను వివరిస్తూ ఈ సందర్భంగా అసెంబ్లీ లో ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రత్యేకంగా గ్రంథాలయాల సమస్యలపై ప్రధానంగా ప్రస్తావించారు.రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల్లో పనిచేసే సిబ్బంది జీతాలకు తగినంత గ్రాంటు ఇవ్వకపోవడం వల్ల స్థానిక సంస్థల నుంచి వచ్చే గ్రంథాలయ సెస్ ఆదాయాన్ని గ్రంథాలయాల నిర్వహణ కోసం కేటాయించాల్సి ఉంది కానీ చాలా చోట్ల స్థానిక సంస్థలు ఈ నిధులను వేరే అవసరాలకు వాడుకుంటూ గ్రంథాలయాలకు చెల్లించకుండా బకాయిలు పెడుతున్నారు. దీనివల్ల గ్రంథాలయాల అభివృద్ధి ఆగిపోవడం, తత్ఫలితంగా కొత్త పుస్తకాల కొనుగోలు లేకపోవడం , నూతన గ్రంథాలయాల నిర్మాణం చేసుకోవడం వాస్తవమేనా అని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని కోరుతున్నాను.



అదేవిధంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఉన్న గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేసే అవకాశం ప్రభుత్వానికి ఏమైనా ఉందా అని అడిగారు. గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేయడం వల్ల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉండి వారికి అన్ని విధాలుగా ఉపయోగపడే విధంగా పుస్తకాలు అందుబాటులో లభించే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం వీటిని గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేస్తే అందులో ఉన్న విజ్ఞానాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా వాటి లాగిన్ ,పాస్వర్డ్ లను లైబ్రరీలకు వచ్చే వారికి అందజేయడం వల్ల ఎంతో ఉపయోగకరంగా , సౌకర్యంగా ఉంటుందని ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రస్తావించారు.

అదేవిధంగా రాష్ట్రంలో ఈ గ్రంథాలయాల్లో రెండు వేల పైచిలుకు పైగా లైబ్రరియన్లు, వాచ్మెన్లు రికార్డు అసిస్టెంట్లు పోస్టు చాలా కాలంగా ఖాళీగా ఉన్నాయని వీటిని భర్తీ చేసే అవకాశం ప్రభుత్వానికి ఉందా ?అని సంబంధిత శాఖ మంత్రిని ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి కోరారు.

గ్రంథాలయాల్లో ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే డీఎస్సీ గ్రూప్ 1 గ్రూప్ 2, సివిల్ ,రైల్వే ,పోస్టల్ ఇతర పోస్టుల వంటి పోటీ పరీక్షలకే కాకుండా వివిధ బ్యాంకు కోచింగ్ వంటి వాటికి ప్రిపేర్ అయ్యే నిరుద్యోగులకు అవసరమయ్యే పుస్తకాలను ప్రభుత్వం ధర ఏర్పాటు చేసే అవకాశం ఉందా అని అడిగారు? ఇప్పటికైనా జిల్లా గ్రంథాలయాల్లో ఎప్పటికప్పుడు మారుతున్న కాలానికి అనుగుణంగా పుస్తకాలను అందుబాటులోకి తీసుకొచ్చి వీటిని ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే సంబంధిత రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబును ప్రత్యేకంగా కోరారు.అంతేకాకుండా నేటి యువతరంలో రోజురోజుకు తగ్గిపోతున్న నైతిక విలువలను పెంపొందించడానికి అన్ని గ్రంథాలయాల్లో రామాయణం, మహాభారతం ,భాగవతం, పంచతంత్రం,పెద్ద బాలశిక్ష , సుమతీ శతకాలు, వేమన పద్యాలు వంటి నీతి పుస్తకాలు ఏర్పాటు చేస్తే ఇప్పటి యువతరానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వానికి విన్నవించారు.అదేవిధంగా మేజర్ పంచాయతీల్లో బుక్ డిపాజిట్ సెంటర్ చేసే బదులుగా మినీ లైబ్రరీలు ఏర్పాటు చేసే అవకాశాలు ప్రభుత్వానికి ఏమైనా ఉన్నాయా అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారిని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా ఈ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చించి వీటిపై తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి సమాధానమిచ్చారు.

## నూతన హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో దుర్గేష్ కురుమ మరియు ప్రభాకర్ కురుమ గారు నూతనంగా కార్తీకేయ రెస్టారెంట్(హెూటల్) ఏర్పాటు చేసినందున హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనీ హెూటల్ యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, నరసింహ రెడ్డి %CDC% మాజీ చైర్మన్, నర్సప్ప, ముంతాజ్ సెట్ మాజీఎంపీటీసీలు,సంగారెడ్డి,వివేకానంద మాజీ కౌన్సిలర్,రాజు సెట్,వెంకన్న, కట్టింది సంజీవరెడ్డి, సతీష్ సెట్,అశోక్ గౌడ్,రాజు కురుమ కాంగ్టి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు పాల్గొ న్న కలెక్టర్ ప్రావిణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.రెవెన్యూ సర్వే ల్యాండ్ రికార్డ్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కలెక్టర్ ప్రావిణ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళా ఉద్యోగులతో కలిసి ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, డిఆర్ పద్మజ రాణి, తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఆఫర్ల పేరుతో మోసాలు: అప్రమత్తంగా ఉండాలి -నారాయణఖేడ్ ఎస్ఐ విద్య చరణ్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23రిపబ్లిక్ న్యూస్**
సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ దసరా పండుగ ఆఫర్ల పేరుతో వచ్చే అపరిచిత ఫోన్ కాల్స్, మెసేజ్ లకు స్పందించవద్దని నారాయణఖేడ్ ఎస్ఐ విద్య చరణ్ రెడ్డి సూచించారు.మొబైల్ లో అనవసరమైన యాప్ లు డౌన్లోడ్ చేసి అన్నిటికి అనుమతి ఇవ్వొద్దని, తద్వారా బ్యాంకు ఖాతాలు సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా %APK%, లింక్స్ తో జాగ్రత్తగా ఉండాలని, అప్రమత్తంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.

## వైద్యం వికటించి బాలుడి మృతి : అనుమతి లేని క్లినిక్ సీజ్- డిప్యూటీ డీఎంహెచ్ఐ





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గం మనూరు మండల కేంద్రంలో షెల్గిర గ్రామంలో బాలుడు మృతికి కారణమైన క్లినిక్ సీజ్ గత మూడు రోజుల క్రితం ఇంజక్షన్ వికటించి మనూర్ మండలం షెల్గిరకు చెందిన ప్రశాంత్ (14) మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం డిప్యూటీ డీఎంహెచ్ఐ సంధ్యారాణి గ్రామాన్ని సందర్శించారు. బాలుడి మృతికి గల కారణాలు అక్కడి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా క్లినిక్ నడపడం నేరమని అన్నారు. ఇంజక్షన్ వికటించి చనిపోయినట్టు ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతానికి క్లినిక్ని సీజ్ చేశారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ను పరామర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**మెట్టుపల్లి, సెప్టెంబర్ 22, రిపబ్లిక్ న్యూస్.**
మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సొంత సోదరుడు కూన గంగాధర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను సోమవారం రోజు వారి నివాసంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కిసాన్ సేల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా..టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,మాజీ ఎంపిటిసి సిగారపు అశోక్,శంకర్, కోరే రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు .